RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 || సంచిక : 33 || ఆదిలాబాద్ || బుధవారం,జూన్ 04, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# "తెలంగాణ నేతన్నకు భరోసా" పథకం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

- బడ్జెట్ లో 48.00 కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- సంవత్సరానికి రెండు విడతలుగా నేత మరియు అనుబంధ కార్మికులకు అందనున్న వేతన ప్రోత్సాహకం
- 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి
- తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్
- మంత్రి తుమ్మల వెల్లడి



హైదరాబాద్ :నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 2న జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రిగారు ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు

TELANGANA
HANDLOOMS & TEXTILES
TELANGANA AUTHENTIC WEAVES

నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు.

ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు.

ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి) నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రిగారు తెలిపారు.

# మంత్రి సీతక్కతో అంగన్‌వాడీ యూనియన్ భేటి...

- పలు సమస్యలపై చర్చ
- పరిష్కారానికి మంత్రి హామీ



హైదరాబాద్ : అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పైన ఐసిడిఎస్ మంత్రి సీతక్కను ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన %స్త్రీ అశీ% 8ని సవరించాలని, మినీ టీచర్స్ పెండింగ్ వేతనాలు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, ఇతర హామీలపైన మంత్రి గారితో చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మంత్రి సీతక్క గారు స్పందిస్తూ %స్త్రీ అశీ% 8ని వెంటనే సవరిస్తామని, 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులందరికీ పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వర్తించే విధంగా ప్రత్యేకంగా సర్క్యులర్ ఇవ్వాలని కోరగా అదేవిధంగా సర్క్యులర్ ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. మినీ టీచర్స్ 11 నెలల పెరిగిన వేతనాలు ఏరియర్స్ చెల్లించడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కారుణ్య నియామకాలు కూడా ఇచ్చే విధంగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు తప్పకుండా చెల్లిస్తామని, కాకపోతే ఆర్థిక పరిస్థితి బాలేదు కాబట్టి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కొంత ఓపికతో ఉండాలని, దసరా సందర్భంగా రెండవ దఫాలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరగా ఈ అంశాన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి రాష్ట్ర కోశాధికారి పి.మంగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమాకుమారి ములుగు జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు సరోజన జిల్లా అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ, ధనలక్ష్మి, రుక్మిణి సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ - డల్లాస్ యూనివర్సిటీ విద్యార్థులతో కేటీఆర్ సమావేశం

- అమెరికా చట్టాలు,అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అర్థం చేసుకోవాలి
- ప్రపంచంతో ఇండియా పోటీపడి రాణించాలంటే విదేశాల్లో చదువుకుంటున్న యువత సహకరించాలి
- ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ మనదేశంలో అపార అవకాశాలు ఉన్నాయి
- ఉన్నత విద్య పూర్తి చేసుకుని మనదేశంలో కంపెనీలు స్థాపించండి-కేటీఆర్ పిలుపు
- విద్యార్థులతో సంభాషణ-ప్రశ్నలకు సమాధానం





అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామన్నారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు కేటీఆర్. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. మంగళవారం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్ లో చదువుకుంటున్న విద్యార్థులతో కేటీఆర్ మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురయ్యే వాళ్ళమన్న కేటీఆర్, ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాల పైన దృష్టి పెట్టాలన్నారు కేటీఆర్. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలన్నారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో ఇండియా పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కెసిఆర్ జీవితమే సాక్ష్యమన్నారు కేటీఆర్. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని చెప్పారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కెసిఆర్ పై ప్రశంసల కురిపించారన్నారు.

పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కేటీఆర్ కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చు రూ.30 కోట్లే...



- రూ. 21 కోట్లు స్పాన్సర్ల ద్వారా వచ్చాయి
- రూ. 200 కోట్లు ఖర్చు చేశారని తప్పుడు ప్రచారం చేశారు
- వాటిని ఎక్కడ ఖర్చు అయ్యేయో బీఆర్ఎస్ నేతలు చెప్పాలి
- దీనిపై చర్చకు సిద్ధమా?
- బీఆర్ ఎస్ నేతలకు మంత్రి జూపల్లి సవాల్

మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ. 30 కోట్ల ఖర్చు అయిందని, వీటి ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక, సాంస్కృతిక శా ఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్ , సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని, మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని, ఆ వేడుకల నిర్వహణ, ఆతిధ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చయింది రూ.30 కోట్లని, స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ.9 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో 10 నుంచి 11 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయని వివరించారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని, గొప్పగా కార్యక్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్ కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలా? రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలి.. అని మంత్రి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఈవెంట్ ను తక్కు ఖర్చుతో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. సొంత పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేశారని, అందగత్తెల కాళ్లు కడిగారని విష ప్రచారం చేశారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్నఘనత కేసీఆర్ దే నని అన్నారు. కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం' అని, చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి లక్ష రూపాయాలు ఖర్చు చేశారనేది అవాస్తమని ఒక్కో ప్లేట్ కు అయిన ఖర్చు రూ. 8,200 మాత్రమేనని స్పష్టం చేశారు. తనపట్ల మిస్ బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్ని అభూతక కల్పనలేనని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే.. మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆథిత్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్ ను మరువ.. అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతంగా నిర్వహించడాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

**చదువు కుటుంబ భవిష్యత్తును మారుస్తుంది**
**సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి**
**రైజింగ్ తెలంగాణలో భాగస్వాములు కావాలి**
**పదవ తరగతి పరీక్షల్లో 593 మార్కులు సాధించిన దుర్గా భవాని,590 సాధించిన శివాని**
**సొసైటీకి గర్వకారణం**
**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం బేగంపేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్ లో బీసీ గురుకులాలు, హాస్టల్స్ లో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. 593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని,590 మార్కులు తెచ్చుకున్న శివాని,580 కి పైగా మార్కులు తెచ్చుకున్న 31 మంది ,570 పైన మార్కులు తెచ్చుకున్న 216 మంది విద్యార్థులు ,వారి తల్లిదండ్రులకు వారి ప్రాంతానికి రాష్ట్రానికి పేరు తెచ్చారని అభినందించారు. బీసీ గురుకుల పాఠశాలలు ,హాస్టల్ లో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారని మంచి బోధన అందిస్తున్నఅధ్యాపకవర్గానికి అభినందనలు మంత్రి తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో 17 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే వందల్లోనే 570 కి పైగా మార్కులు వచ్చాయని అన్నారు.మరింత మంది విద్యార్థులకు మార్కులు వచ్చేలా మీ కృషి పెరగాలన్నారు.ప్రోత్సాహం మీ సమస్యలు పై పరిష్కారం ప్రభుత్వం ఎప్పటికపుడు పూర్తి చేస్తుందన్నారు.మీ దగ్గర నుండి మంచి ఫలితాలు రావాలని,విద్యార్థులు పాస్ మాత్రమే కాకుండా మంచి ర్యాంకులు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ సంస్థ తరుపున ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు ఇస్తున్నామని తెలిపారు.ఈ అకాడమీ నుండి 140 స్కూల్ లలో 100 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని,మిగిలిన స్కూల్ లో ఎందుకు తక్కువ వచ్చిందని రివ్యూ చేయాలన్నారు.సంవత్సరంలో 300 రోజులు పిల్లలు ఉపాధ్యాయుల వద్దనే ఉంటారని,వారు పేరెంట్స్ కంటే ఎక్కువ గురుకులాల్లోనే మీ దగ్గర దగ్గరే ఉంటారని,వాళ్లలో మంచి చదువు నైపుణ్యాలు అందించాలని అన్నారు.

ట్రెక్కింగ్ , సెయిలింగ్ పోటీలకు కూడా వారికి నైపుణ్యాలు అందిస్తున్నామని,చెడు ప్రభావమునకు లోను కాకుండా భవిష్యత్తును లక్ష్యంగా ఎంచుకొని మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా పోటీ ప్రపంచంలో నెగ్గి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. గతంలో చదువుకోవడానికి వసతులు లేవని మారుతున్న కాలానికి అనుగుణంగా తిండి లేకున్న మంచి చదువు అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారని అన్నారు. మీరంతా పోటీ ప్రపంచంలో నెగ్గేలా విధానపరమైన మార్పులను అవగతం చేసుకోవాలి.ప్రభుత్వం పిల్లలకు ప్రోత్సాహం ఇచ్చి వాళ్ళకి మంచి పౌష్టిక ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచాం.200 శాతం కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని అన్నారు.మీ దగ్గర నుండి రైసింగ్ తెలంగాణ లో భాగస్వామ్యం కావాలి.రేపటి తెలంగాణ భవిష్యత్తు కి మీరు మార్గదర్శకులుగా కావాలి. మన పిల్లలు దేశ అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే స్థాయికి ఎదగాలని,స్టడీస్ ,ఆటలు ,ఇతర నైపుణ్యాల్లో మంచి ప్రతిభ కనబరచాలనిభవిషత్ లో మనం ఏం కావాలని అనుకుంటున్నామో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆదిశగా ముందుకు పోవాలి.

## సంపాదకీయం

# మేఘూ పై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని అందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహాయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘించిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పధాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మాయి హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు. సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి.

మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

# సంక్షోభాల్లో పిల్లలు బలవుతున్నారా !

యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్ఫోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘనిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాధిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది. యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

# మారిషస్ దీవిలో తెలుగు దివ్వె

ప్రపంచ దేశాలలో తెలుగు కుటుంబాల మూలాలుగల అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వారు ఎందరో ఉన్నారు. ఆంధ్రావని నుండి వలస వెళ్ళి, పలు దేశాలలో రాజకీయాలలో రాణిస్తూ వివిధ పదవులు పొందిన, పొందుతున్న వారెందరో ఉన్నారు. అయితే ఒక దేశ రాజకీయాలను ప్రభావితం చేసి, రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆ దేశ సర్వోన్నత అధ్యక్ష పదవి పొందడం సామాన్య విషయం కానేకాదు. అలాంటి నేపథ్యం కలిగిన మహోన్నత వ్యక్తి అనిరుధ్ జగన్నాథ్. మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ళ పాటు ప్రధాన మంత్రిగాను పనిచేసిన అరుదైన, అపూర్వమైన, అనితర సాధ్యమైన ఘనత సర్ అనిరుధ్ జగన్నాథ్ కే దక్కింది. మారిషసు ఆఫ్రికా ఆగ్నేయ తీరంలో 2,000 కి.మీ (1,200 మై) దూరంలో ఉంది. 19 ́ 58.8 'నుండి 20 ́ 31.7' దక్షిణ అక్షాంశం, 57 ́ 18.0 'నుండి 57 ́ 46.5' తూర్పు రేఖాంశం మధ్య ఉంటుంది. ఇది 65 కి.మీ(40 మై) పొడవు, 45 కి.మీ (30 మై) వెడల్పు ఉంటుంది. ప్రారంభంలో డచ్చి కాలనీ (1630–1710) తరువాత ఫ్రెంచి కాలనీ (1715–1810)గా ఉండి తరువాత బ్రిటిషు కాలనీగా మారి 1968 వరకు బ్రిటిషు ఆధీనంలో ఉండి తరువాత స్వతంత్రం పొందింది. 1835లో బానిసత్వ నిర్మూలన నిర్ణయం జరిగాక, మారిషస్ సమాజం, ఆర్థిక వ్యవస్థ, ప్రజా జీవితాలపై ప్రభావం చూపాక, చాలామంది వ్యవసాయ కూలీలుగా, చెరుకు తోటలో పని చేసేందుకు మారిషస్ కు తీసుకెళ్ల బడినారు. 1834 –1921 మధ్య కాలంలో దాదాపు ఐదు లక్షల మంది ఇలా బ్రతుకు తెరువు కోసం వెళ్లారు. వారు చక్కెర ఎస్టేట్ లలో, కర్మాగారాలలో, రవాణా, నిర్మాణ రంగాలలో పని చేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి సేవలు చేసేందుకు, ఒప్పంద సేవకులుగా పని చేసేందుకు ప్రవేశించిన తొలి దేశం మారిషస్ కావడం గమనార్హం. అలా కుటుంబం 1850లో ఉత్తర ప్రదేశ్ లోని బల్లియా జిల్లాలోని రాస్డా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని అతిల్పురా గ్రామానికి చెందిన కొందరు మారిషస్ ద్వీపానికి వ్యవసాయ కూలీలుగా వలస వెళ్లారు. బ్రిటిష్ ప్రభుత్వం చెరకు సాగు కోసం ఓడ ద్వారా తీసుకెళ్లిన వారిలో విదేశీ యాదవ్ ఒకరు. విదేశీ యాదవ్ కార్మికుడి కుమారుడైన అనిరుధ్ జగన్నాథ్1930 మార్చ్ 29న ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. అనిరుధ్ జగన్నాథ్ రాజకీయ జీవితం 1963లో ప్రారంభమైంది. తొలిసారిగా 1963లో లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. మారిషస్ స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు లండన్ వేదికగా 1965లో జరిగిన రాజ్యాంగ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 1968లో బ్రిటిషు ఆధీనంనుండి విముక్తి కలిగి స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందింది. అనిరుధ్ మిలిటెంట్ సోషలిస్ట్ మూమెంట్ పార్టీని స్థాపించి, మారిషస్ రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరచు కున్నారు. మారిషస్ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆధునిక మారిషస్ నిర్మాతగా చరిత్రకెక్కారు. అనిరుద్ 1982 నుంచి 2017 మధ్య ఆరుసార్లు మారిషస్ ప్రధాని పదవిని చేపట్టారు. తొలిసారి 1985 నుంచి 1995, తర్వాత 2000 నుంచి 2003, 2014 నుంచి 2017 వరకు ప్రధానిగా ఉన్నారు. 2003 నుంచి 2012 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. 2017లో కుమారుడు ప్రవింద్‌కు మార్గం సుగమం చేస్తూ ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. అలా ప్రస్తుత మారిషస్ ప్రధాని ప్రవీంద్ కుమార్ అనిరుధ్ జగన్నాథ్ కుమారుడే కావడం గమనార్హం. మారిషసు ప్రజలలో బహుళ సంప్రదాయాలు, బహుళ మతాలు, బహుళ సంస్కృతులు, బహుళ భాషలకు చెందిన ప్రజలు ఉన్నారు. ద్వీప దేశ ప్రభుత్వం వెస్టు మినిస్టరు పార్లమెంటరీ సిస్టం విధానంలో రూపొందించ బడింది. అక్కడ ఉన్న 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లు ఉంటారు. అనిరుధ్ జగన్నాథ్‌కు తమ పూర్వీకుల జన్మభూమి అయిన భారత దేశమంటే అమితమైన ప్రేమాభిమానా లుండేవి. భారత్ – మారిషస్ దేశాల మైత్రీ బంధానికి ఆయన బంగారు బాటలు వేశారు. అనిరుధ్ జగన్నాథ్ నాయకత్వంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 1980 డిసెంబర్ 10వ తేది నుంచి 13వ తేది వరకు మారిషస్‌లోని మోకా నగరంలో మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూటులో ఘనంగా జరిగాయి. ఆశించిన రీతిలో ఆనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాసభలకు సరిగా సహకరించ కున్నా, చేయూత అందించక పోయినా, మారిషస్ ప్రభుత్వమే మొత్తం బరువు బాధ్యతలను తలకెత్తుకుని అపూర్వంగా ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడానికి కారకుడు అనిరుధ్ జగన్నాథ్. మారిషస్‌లో ఏటా జరిగే తెలుగు పండుగలకు, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలకు, జాతీయ నాటికల పోటీలకు స్వయంగా హాజరయ్యేవారు. 1981లో మారిషస్ తెలుగు కల్చరల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. తెలుగు భవనం నిర్మించడానికి పది ఎకరాల స్థలం కేటాయించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తుడైన జగన్నాథ్ చాలాసార్లు పుట్టపర్తి వచ్చి వెళ్ళారు. ఆయన నేత్ర చికిత్సకు హైదరాబాద్? లోని ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూటును ఎంపిక చేసుకోవడం విశేషం. భారత ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసి, భారత సంతతికి చెందిన ఒక విదేశీ నేతను గౌరవించింది. మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ల పాటు ప్రధాన మంత్రిగా పనిచేసిన సర్ అనిరుధ్ జగన్నాథ్ 2021 జూన్ 3న తమ 91వ ఏట పరమ పదించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టి, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన వనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర ఆరుద్ర

తెలుగు సాహిత్యంలో ఆరుద్రది ప్రత్యేక స్థానం. అపరాధ పరిశోధక నవలలనుంచి సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాల వరకు ఆరుద్ర స్పృశించని సాహితీ శాఖ లేదంటే అతిశయోక్తి కాదేమో. కవిగా, రచయితగా, కథకునిగా, పరిశోధకునిగా, నాటక కర్తగా, విమర్శకునిగా ఆరుద్ర సాహితీ సేవనం అనితరసాధ్యం. నిరంతరం నవ్యత కోసం పరితపించిన నిత్య శోధనా సక్తులు ఆరుద్ర. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర 'అభ్యుదయ రచయితల సంఘం' వ్యవస్థాపకుల్లో ఒకరు. తెలుగు సినిమా పాటకు ఓ కొత్త ఒరవడి సృష్టించిన ఆరుద్ర సంగీత దర్శకులిచ్చిన బాణీలకు అనుకూలంగా, సునాయాసంగా, సరళంగా పాటలు రాయగలిగారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. 1925 ఆగస్టు 31న విశాఖ పట్టణంలో ఆరుద్రా నక్షత్రాన జన్మించిన ఆరుద్రపండిత వంశంలో పుట్టడం భూమికగా బాల్యం నుంచీ సాహిత్యంపై మక్కువ కలిగి, పట్టు చిక్కించు కున్నారు. తెలుగుతో పాటు అనేక భాషల్లోనూ పాండిత్యం సంపాదించారు. విశాఖపట్నం ఎ.వి.యన్. కాలేజీ ఉన్నత పాఠశాల లో, విజయనగరంలో యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి 1943-47 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్?లో గుమ్మస్తాగా పనిచేశారు. మద్రాస్ కు మకాం మార్చి, ఆనందవాణి అనే పత్రికకు రెండేళ్ళు సంపాదకునిగా పనిచేసారు. 1949 లో సినీరంగ ప్రవేశం చేసి, అనేక సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. 1954 లో ప్రఖ్యాత రచయిత్రి అయిన రామలక్ష్మిని వివాహ మాడారు. చిత్తూరు నాగయ్య నటించిన 'బీదలపాట్లు' చిత్రంలో తొలిసారి ఆరుద్రకు సినీ పాటల రచనకు అవకాశం వచ్చింది. అందులో ఆయన రాసిన "ఓ చిలుకరాజా నీ పెళ్ళెపుడయ్యా" పాట అలరించింది. ఆరుద్ర గురించి తెలిసిన ప్రఖ్యాత హిందీ నటులు రాజ్ కపూర్ తన 'ఆహ్' చిత్రాన్ని తెలుగులో డబ్బింగ్ చేస్తూ, ఆయననే రచయితగా ఎంచుకోగా, రాజ్ కపూర్ 'ప్రేమలేఖలు' తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. అందులో ఆరుద్ర పలికించిన పాటలన్నీ జనాన్ని మురిపించాయి. "పందిట్లో పెళ్ళవుతున్నాదీ కనువింద వుతున్నాదీ" పాట విశేషాదరణ పొందింది. నాటి రోజుల్లో పెళ్లి పందిళ్ళలో బాజా భజంత్రీల ద్వారా బాగా వినిపించేది. ఆరుద్ర వందలాదిగా గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసాలు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు... ప్రధానంగా సినీ గీతాలు ఒక్కటేమిటి, సకల సాహితీ ప్రక్రియల్లో వైవిధ్య రచనల్లో సాటిలేని మేటి అనిపించు కున్నారు. త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలతో పాటు వెన్నెల – వేసవి, దక్షిణ వేదం, జైలు గీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీకృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూపకాలుతో పాటు కథలనూ, నవలలనూ కూడా రాశారు. మేధస్సునే కాక, ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి రచించిన సమగ్ర ఆంధ్ర సాహిత్యం ( 14 సంపు టాలు) ఆరుద్ర పరిశోధనా దృష్టికి పరాకాష్ఠ. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతి వాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి నిదర్శనాలు. సంగీతం పైనా, నాట్యం, ఇతర కళలపై సాధికారికంగా రచించిన వ్యాసాలు, చదరంగం అంశాన్ని దశాబ్దాలకు పూర్వమే ఒక గ్రంథస్థం చేయడం ఆరుద్రలోని ప్రత్యేకతకు నిదర్శనం. అంతేకాదు, ఆరుద్ర క్లబ్ పాటలు కూడా విశేష సినీ ప్రేక్షకుల ఆదరణకు పాత్రాలు అయినాయి. మ్ముమ్ముమ్ము ముద్దంటే చేదా ఇపుడా ఉద్దేశం లేదా?, తీస్కో కోకాకోలా ఏస్కో రమ్ము సారాబీ మసక మసక చీకటిలో మల్లెతోట వెనకాలబీ మొదటి పెగ్గులో మజా – వేడి ముద్దులో నిషా లాంటి పాటలెన్నో ఆరుద్రనే రాశారా అన్న అనుమానం కలిగేలా చేశాయి. తెలంగాణ పోరాట ఇతివృత్తం నేపథ్యంలో రాసిన త్వమేవాహం క చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర...ఇతను 'ఆరుద్ర' కాదు, 'ఆరో రుద్రుడు' అని శ్రీశ్రీ చేత శ్లాఘించ బడిన గొప్ప వ్యక్తి ఆయన.

తెలుగు సాహితీ పుస్తకంలో చెరగని సంతకం చేసిన ఆరుద్ర... మహాకవి శ్రీశ్రీకి మేనల్లుడు, ప్రఖ్యాత తెలుగు రచయిత్రి కె.రామలక్ష్మికి పతి దేవుడు. 1998 జూన్ 4న ఆరుద్ర ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడం నాకు జీవితంలో మర్చిపోలేని రోజుగా మిగులుతుందన్న...

**లబ్ధిదారులతో ఆనందాన్ని పంచుకోవడం మరువలేను...**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు....**





పర్వతగిరి,జూన్03వృదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలో మంగళవారం వరదన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు 342 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలను అందజేసినారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గా మీ ఆశీర్వాదంతో గెలిచిన నాటి నుండి అనునిత్యం ప్రజా సంక్షేమ కోసమే పనిచేస్తున్నట్లు వివరించారు.గ్రామలలో ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులను నిజమైన లబ్ధిదారులను గుర్తించారని అన్నారు. లబ్ది దారులను ఇబ్బందులు పెట్టి వారి నుండి డబ్బులు వసూలు చేసిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నా కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులకు,కాంగ్రెస్ పార్టీని ఆదరించిన మహిళమణులందరికి రుణపడి ఉంటానన్నారు.తెలంగాణ జాగృతి పేరు తో కొత్తనాయకులు వస్తున్నారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకువివరించారు.కష్టపడిన కార్యకర్తలను రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యత నాపై ఉందని తెలిపారు. మండలంలోని కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను అందేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,ఋగ్వేద,మాజీ ఎంపీటీసీ,మధు,సాంబయ్య,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యమే బలం కాఫీ విత్ కాప్స్ రాక్స్

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



రామచంద్రపురం పట్టణ (బోడపాటి వరప్రసాద్ ) జూన్03వృదయం ప్రతినిధి): ఐకమత్యంతో సంఘటితమై జాతి అభివృద్ధికి ఔన్నత్యానికిపాటుపడాలని వక్తలు పిలువునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం పట్టణ కాపు కళ్యాణ మండపంలోకాప్స్ రాక్స్ రామచంద్రపురం మండలసమావేశం కాప్స్ రాక్స్ ప్రతినిధి వంగ శ్రీను ఆధ్వర్యంలో జరిగిందిఈ సందర్భంగా తొలుత రామచంద్రపురం పట్టణం కాపు సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తో గరు బ్రహ్మాజీరావును మరియు కార్యవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కాపు పెద్దలు కనకాల వెంకటేశ్వరరావు నారపరెడ్డి బలరాం,గాదంశెట్టి శ్రీధర్ మాగాపు అమ్మిరాజు,తొగరుమూర్తి తదితర పెద్దలు మాట్లాడుతూ కాపు సంఘం ద్వారానో కాప్స్ రాక్స్ ద్వారాను విద్య వైద్యం సహాయంఅనేక రకాలుగా కాపు వారికి ఉపయోగపడిన విధానాన్ని వివరించారు.రాష్ట్రంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కాపులను సంఘటితం చేసేందుకు పెద్దలు పెద్దిరెడ్డి శివ భాస్కర్ ఏర్పాటుచేసిన ఈ గ్రూపు దాదాపు 6 లక్షల మంది సభ్యులతో అనేక రంగాల్లో కాపు వారికి ప్రయోజనకరంగా ఉందని అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో కూడా మరింత ఐకమత్యంతో ఉండి కాపుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంచుమర్తి బాబురావు,కవల నానాజీ నాయుడు మాస్టర్, నల్లా బ్రదర్స్,పిట్టా నాని దొడ్డ దుర్గాప్రసాద్,అక్కిరెడ్డి శీను ఆకుల పెద్ద మరియు అడ్మిన్స్ చవాకుల రమేష్ నాయుడు, సాయి కాపు, అల్లం రామకృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో కాప్స్ రాక్స్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి చట్టం....

భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.....
ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు...
భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్న.....
వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.....
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు..
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.....





పర్వతగిరి, జూన్03వృదయం ప్రతినిధి): భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా నేడు మంగళవారం ఐనవోలు మండల పరిధిలోని పున్నెల్ గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తో కలిసి హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కలిసి పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని పూలమాల వేసి నివాళులర్పించినారు.భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే నాగరాజుపలు సూచనలు చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకువచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విక్రమ్, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూన్03వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారు ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు ఈ కార్యక్రమం భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం రాచూరుపల్లి నాచారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అవగాహన సదస్సులలో ముఖ్య అతిధిగా పాల్గొని నూతన భూభారతి రెవెన్యూ చట్టం యొక్క విధివిధానాలను ప్రజలకు వివరించారు అదేవిధంగా మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో




ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి , డిప్యూటీ తహసిల్దార్ వాణి , ఆర్ఐలు వీరస్వామి , భిక్షమయ్య , సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు ,మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావు , జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి , శ్రీరాముల ప్రసాద్ , సోయం మల్లికార్జునరావు , బుద్దే కోటేశ్వరరావు , రావు గంగాధరరావు , చీకటి శ్రీనివాసరావు , చిన్నశెట్టి యుగంధర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్



హనుమకొండ, జూన్ 03(వృదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్ ను నియమించిన తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనల్ పాల్గొన్నారు.

# భూ భారతి సహాయక కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జూన్ 03(వృదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో సిబ్బంది పని తీరును, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3వ తేది నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు భూ సంబంధిత సమస్యలు వేగంగా పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను సమయానికి పరిశీలించి, సంబంధిత తహసీల్దార్ కు సిఫారసు చేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిష్పక్షపాతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో నమోదు అయిన ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేసి వచ్చిన దరఖాస్తును రిజిస్టర్ లో నమోదులు చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో ప్రజలు సహాయక కేంద్రాన్ని సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్లు హరిహర, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉండాలి.

**ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి.**
**వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల**



దమ్మపేట, జూన్03వృదయం ప్రతినిధి): రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ ఫామ్ పంట హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుం బిగించారు. మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించండి అంటూ మంత్రి అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలనీ. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తుకు రైతుకు స్థిర ఆదాయం పంటగా మారాలని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించి వివరించాలని ముఖ్యంగా 25%-%30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్‌టర్మ్ పంట అని తెలియజేయాలని,ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి,నీటి వినియోగం,వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం,ప్రభుత్వ ప్రోత్సాహం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పంటను సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ అరుణ బాబు, ములకలపల్లి, జీ వినయ వ్యవసాయ అధికారి చంద్రుగొండ, జి అనూష అనపరెడ్డిపల్లి వ్యవసాయ శాఖ అధికారి, ఈ రవికుమార్ సహాయం వ్యవసాయ సంచాలకులు అశ్వరావుపేట, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్,అను బాబు, శ్రీనివాస్ కేశవరావు, రమేష్, మనోహర్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు

## పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

మక్తల్, జూన్03వృదయం ప్రతినిధి): పేదోడు కలలుగన్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్ మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అధికారులు పేదల ఇంటి వద్దకే వచ్చే ఇళ్లను మంజూరు చేస్తారని చెప్పారు. డబ్బులు ఇచ్చి ఇళ్లను మంజూరు చేసుకున్న వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు.

## బీజేపీతో పొత్తు ప్రసక్తే లేదు

సిద్దిపేట,జూన్03వృదయం ప్రతినిధి): బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకుంటుందని జరుగుతున్న ప్రచారంపై మాజీమంత్రి హరీశ్‌రావు క్లారిటీ ఇచ్చారు. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే పోటీచేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బనకచర్లకు అనుమతినిచ్చి తెలంగాణకు అన్యాయం చేసిందని అన్నారు. జాతీయ ప్రాజెక్ట్ ఇచ్చారా? ఒక మెడికల్ కాలేజీ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ జూన్ 3 (వు దయం ప్రతినిధి) మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని ఆయన నివాసంలో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి హరీష్ రావుకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అత్యంత సన్నిహితులైన గోలి శ్రీనివాస్ రెడ్డిని అభినందించి కొద్దిసేపు ముచ్చటించారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు

## జమ్మికుంటకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయండి: ప్రజల విజ్ఞప్తి



పెద్దపల్లి జిల్లా, జూన్ 3: (వుదయం) ప్రతినిధి: శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి, మల్యాలగూడెం గ్రామాల ప్రజలు జమ్మికుంటకు నేరుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజు జమ్మికుంటకు వెళ్లి చదువుకుంటున్నారు. అలాగే, రైతులు తమ పంటలను మార్కెట్‌లో అమ్మడానికి అక్కడికి తరలుతున్నారు. కానీ, నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల వారికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ప్రతి రోజు ఉదయం, సాయంత్రం బస్సు నడపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.


విద్యార్థులు, రైతులు, ఆస్పత్రులకు వెళ్ళే ప్రజల రాకపోకలకు ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావును వినతిపత్రం అందజేశారు.

## గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు...



చంద్రుగొండ,జూన్03ః (వుదయం ప్రతినిధి) భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని తహసీల్దార్ సంధ్యరాణి అన్నారు. మంగళవారం గానుగపాడు, దామరచర్ల గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి భూసంబంధిత సమస్యల నుండి ధరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యరాణి మాట్లాడుతూ.....రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ధరఖాస్తుల రూపంలో అధికారులకు తెలియజేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు...

## ఫ్లెక్సీల తొలగింపు సరికాదు : బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల విజయ ధర్మ



జన్నారం, జూన్ 3(వుదయం విలేకరి) బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఫ్లెక్సీలను తొలగించడం సరికాదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల విజయ్ ధర్మ అన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో పలుచోట్ల పెట్టిన ఫ్లెక్సీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల తో రాత్రికి రాత్రే తొలగించడాన్ని అయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఫోటోలు, పీసీసీ చీఫ్ ఫోటోలు, కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు నెలల తరబడి ఉంటే, హరీష్ రావు ఫోటోలు ఒక్క రోజులో తొలగించడం రాజకీయ కక్ష సాధింపు చర్యఅని అన్నారు.ఇక ముందు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకోబామని సీఎం రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు.

## ఆదివాసీల మోహతూర్ పండుగ వేడుకలు

బోథ్, జూన్03(వుదయం ప్రతినిధి): నార్నూర్ మండలాల్లోని ఆదివాసీల గ్రామాల్లో సోమవారం మోహతూర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వం నుంచి ఆదివాసీల సాంప్రదాయబద్ధంగా కొనసాగుతూ వస్తున్న ఈ పండుగకు గ్రామ ప్రజలు మమేకమై తమ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదంతా రైతుల పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కనక గోపాల్ రావు, హన్మంతరావు, భీంరావు, తదితరులున్నారు.

# బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

రాయపర్తి జూన్ 3 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాత కార్యక్రమాన్ని రాయపర్తి మండల కేంద్రం , పెర్కవేడు గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటీకాయల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం టి.ఎస్.యు.టి.ఎఫ్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పై విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ సాంకేతికతను ఉపయోగించుకొని నూతన పద్ధతులలో బోధన సాగించాలన్నారు. వేసవి సెలవుల్లో ఇచ్చిన వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యార్హతలు కలిగిన, వృత్తి నిపుణత గల ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. ప్రైవేటుకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలియజేశారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యాపారీకరణతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు ఫీజులు భారం మోయలేక సతమతమవుతున్నారన్నారు. ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఆటపాటలతో కూడిన కృత్యాధార బోధనతో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తున్న ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి గీటురాళ్ళన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించి పిల్లలను ప్రైవేటు తరలకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. ఊరు వాడ ఏకమై ఉద్యమంలా కదిలి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యా దూరం కాకుండా ఊరు బడి పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి.సుజన్ ప్రసాదరావు, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు కె.రమేష్, కె.రవీందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, కెజిబివి కన్వీనర్ టి.రేణుక, జిల్లా కమిటీ సభ్యులు బదావత్ శ్రీనివాస్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో వరి, పెసర మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాస్త్రవేత్త విజయభాస్కర్ సన్మానితులు



పెద్దపల్లి జిల్లా: జూన్, 3, (వుదయం) ప్రతినిధి: కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వరి, పెసర మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్ హాజరై, రైతులకు మినీ కిట్ల పంపిణీ చేశారు.

అంతకుముందు ఆయనను ఏవో నాగార్జున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, గజనవేన సదయ్య, మదాసి సతీష్, వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, కునరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యలపై డాక్టర్ విజయభాస్కర్ ప్రసంగిస్తూ, వరి, పెసర సాగు పద్ధతులు, అధిక దిగుబడులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలను వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పంపిణీ చేసిన మినీ కిట్లు రైతులకు ఉపకరిస్తాయని, పంటల ఉత్పాదకత పెరిగేలా చూస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన రెడ్డి రావులకు అమృత అధికారం.

**బీసీ ఎస్సీ ఎస్టీలకు విషాదంద కారం.**

**బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్.**



భూపాలపల్లి జూన్03(వుదయం ప్రతినిధి): బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన యుద్ధంలో రెడ్డి రావులకు అమృత అధికారం వస్తే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విషాంధకారం లభించింది ఈ అశుభ సందర్భంలో తెలంగాణ అమరవీరుల స్థూపాలపై "తెలంగాణలో బలైపోయిన అమరవీరులంతా బీసీ ఎస్సీ ఎస్టీ" లు– "అధికారంలోకి వచ్చిందంట అగ్రకుల దొరలు" అనే రెండు లైన్లు అని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అమరవీరుల స్తూపం వద్ద రాయడం జరిగిందన్నారు ఇప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం మేల్కొని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో అంతర్భాగమై 93 శాతం ఉండేటువంటి బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో కాసగాని దేవేందర్ గౌడ్ ,హాబీబ్ పాషా కండే రవి, పుల్ల అశోక్, పర్ల పెల్లి కుమార్ ,నేరెళ్ల రమేష్ ,కోరళ్ళ శ్యామ్, రవీందర్ బోయిని ప్రసాద్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు .

# మంత్రి దృష్టికి పలు సమస్యలు స్పందించిన శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 03(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం గ్రామంలోని గంగా పుత్రులు పలు సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే మంత్రి స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు

మంగళవారం హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కాళేశ్వరం గ్రామ గంగపుత్ర ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారి సమస్యలను సానుకూలంగా స్పందించి వారికి భరోసా కల్పించి ప్రభుత్వ పరంగా ఎక్కడ అవకాశలు ఉంటే అక్కడ మీరు స్వంతంగా ఉపాధి చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తామని మంత్రి గంగ పుత్రులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు గంగపుత్ర ప్రజలు ధన్యవాదాలతోపాటు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, గంగా పుత్రులు బోట చిన్నన్న, గోనా పోషాలు, పిట్టల నాగన్న, ముంగి శ్రీను, ముంగి మహేష్, గోర దేవయ్య పిట్టల రాజు, తునూరి సంతోష్, తునూరి శ్రీకాంత్, తునూరి దుర్గయ్య, పాల్గొన్నారు.

## గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు...



అన్నపురెడ్డిపల్లి ,జూన్03(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని తహసీల్దార్ పుల్లారావు అన్నారు. మంగళవారం అబ్బుగూడెం, మర్రిగూడెం గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి భూసంబంధిత సమస్యల నుండి ధరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లారావు మాట్లాడుతూ.....రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ధరఖాస్తుల రూపంలో అధికారులకు తెలియజేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వరి, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు...

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు



జన్నారం, జూన్ 3(వుదయం విలేకరి) వచ్చే విద్యా సంవత్సరానికి జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ బండి రాములు ఒక ప్రకటనలో తెలిపారు.ఐటిఐ,ఎటిసి సెంటర్ లో మొదటి విడత ద్వారా అడ్మిషన్ పొందుటకు అర్హత ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 21 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని,పదవ తరగతి మార్కులు రిజర్వేషన్ల ఆధారంగా కళాశాలలో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశానికి దరఖాస్తులు

**–దరఖాస్తు కు ఈనెల 21 చివరి తేదీ**

**–డిస్ట్రిక్ట్ కన్వీనర్, ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి**



నాగర్ కర్నూల్ జూన్ 03(వుదయం ప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లలో చేరడానికి దరఖాస్తులు చేసుకోవాలని కల్వకుర్తి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎస్పి,లక్ష్మణ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీగా తెలిపారు. జిల్లాలోని రెండు ప్రభుత్వ ఐటి6ఐ లతోపాటు 6 ప్రైవేట్ ఐటిఐ లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి ,8 తరగతి పాసై విద్య అర్హత కలిగి 14 ఏళ్ళు నిండినవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల కొరకు https:// iti.Telangana.gov.in సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు కోసం మొబైల్ నెంబర్ , ఎస్ ఎస్ సి సి–మెమో, 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనాఫైడ్, ఈమెయిల్ ఐడి, కుల ధ్రువీకరణ పత్రము, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాల కోసం తమ సమీప ఐటిఐ లలో సంప్రదించాలని కన్వీనర్ ప్రిన్సిపాల్ ఎస్పీ లక్ష్మణస్వామి తెలిపారు.

## 1వ5 తరగతుల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నాగర్ కర్నూల్ జూన్ 03 (వుదయం ప్రతినిధి)జిల్లాలోని ఎస్సీ కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 2025 – 26 విద్యా సంవత్సరమునకు, బెస్ట్ అవైలబుల్ పాఠశాల యందు 1,5 తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వారై ఉండి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారు 1.50 లక్షలకు మించని వారు అర్హులని పేర్కొన్నారు. 1వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు 2 పాస్ ఫోటోలు, కులం, ఆదాయం, స్థానికం, జననం (01.06.2019 నుండి 31.05.2020) మధ్య జన్మించిన ధ్రువపత్రాలతో పాటు ఆధార్, రేషన్ కార్డు ప్రతులుపై గజిటెడ్ అధికారిచే సంతకం తప్పనిసరి అన్నారు. అలాగే 5వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు కులం,

ఆదాయం, స్థానికం, నాలుగవ తరగతి పాసైన బోనఫైడ్ సర్టిఫికెట్ (ఒరిజినల్), ఆధార్, రేషన్ కార్డుల ప్రతులపై గజిటెడ్ అధికారిచే సంతకం చేయించి, జూన్ 16, 2025 సాయంత్రం ఐదు గంటల లోగా షెడ్యూలు కులముల అభివృద్ధి అధికారి నాగర్కర్నూల్ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

## భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది.

**భూ– భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి .... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి.........**



మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా. జూన్03(వుదయం ప్రతినిధి): భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారి ఆత్‌విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ ఐ లు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య, తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లి పట్టణ కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జూన్ 03 (వుదయం ప్రతినిధి) మంగళవారం మెట్పల్లి మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలన్నారు అలాగే మెట్పల్లి మండలంలో విస్తీర్ణత ఆధారంగా రైతులకు ఎరువులు అందజేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎరువుల విక్రయం పై పలు సూచనలు చేశారు పంటల విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు విక్రయించాలని రైతుల ఆధార్ కార్డ్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని పిఓ మిషన్ ఆధారంగానే రైతులకు విక్రయించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం మెట్ పల్లి సహకార సంఘ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు

# ఒక మార్పు...అభివృద్ధి కి మలుపు...



కోరుట్ల జూన్ 03 (వుదయం ప్రతినిధి) 100 ప్రణాళికలో భాగంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ బి ఎస్ లత పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్ సర్వర్ నగర్ లోని పెద్ద డ్రైనేజ్ లను పరిశీలించారు అనంతరం కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ కోరుట్ల పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త హోమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఐఇసి కార్యాచరణలో భాగంగా ఇంటింటికి పోస్టర్లు అంటించారు వర్షాకాల దృష్ట్యా ముందస్తు సీజనల్ వ్యాధులపై పట్టణ ప్రజలకు తెలియజేయుటకు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందితో వార్డు ఆఫీసర్స్ ఆశా వర్కర్ ఏఎన్ఎం సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందన్నారు పొడి చెత్తను డిఆర్సిసి సెంటర్ కు తరలిస్తామని తెలిపారు కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి హానికార చెత్తలుగా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా ఆదన కలెక్టర్ లత కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మేనేజర్ శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మెప్మా టిఎంసి శ్రీరామ్ గౌడ్ సిఓ లు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఖబరస్తాన్ శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులకు వినతి.



కోదాడ టౌన్ జూన్03వుదయం ప్రతినిధి): బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున ముస్లింల స్మశాన వాటిక (ఖబరస్తాన్) లో పెరిగిన పిచ్చి కంపచెట్లను తొలగించి శుభ్రం చేయాలని ఖబరస్తాన్ ఆడహాక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి. అతహార్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాబిన్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున ముస్లింలు చనిపోయిన వారి తల్లిదండ్రులు, బంధువుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసేందుకు వస్తారని వెంటనే మున్సిపల్ అధికారులు ప్రతి సంవత్సరం మాదిరిగానే స్మశాన వాటికలో వీధిదీపాలు, త్రాగునీరు, మురికి కాలువను శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఖబరస్తాన్ అడాహక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి అతాహర్, షేక్ మహిమూద్, షేక్ జానీ, షేక్ శారు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు

## ఏ ఎస్ ఐ ఆంజనేయులు



నారాయణపేటటౌన్ జూన్3 (వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మితిమీరిన వేగం (ఓవర్ స్పీడ్)తో వాహనాలు నడపరాదు అని నారాయణపేట ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వారికి జరిమానా విధిస్తూ, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ మితిమీరిన వేగంతో ఓవర్ స్పీడ్ గా వాహనాలు నడపరాదని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. వాహనదారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు.కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని సూచించారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలని,ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్టకు 10,116 రూ, విరాళం.

**దేవేందర్ పటేల్ దంపతులు, కేటీఆర్ సేన జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు.**

భూపాలపల్లి జూన్03వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండలం లోని అంకుషాపూర్ సోమనపల్లి గ్రామ పురాతనమైన ఎంతో విశిష్టత మహిమ కలిగిన శ్రీ అభయాంజనేయ ఆలయం శిథిల అవస్థలో ఉండడం వలన ఉమ్మడి గ్రామాల ప్రజలు అభివృద్ధి కమిటీ వేసుకొని, ఆ కమిటీ ద్వారా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం దేవాలయాన్ని పునః ప్రతిష్ట చేయడం జరిగింది, మూడు రోజులు అంగరంగ వైభవంగా మే 31 వ రోజు నాడు గణపతి పూజతో ప్రారంభమై అయి జూన్ 1వ తారీకు నాడు విగ్రహాలను జల నివాసం చేయడం జరిగింది, జూన్ రెండో తారీకు శ్రీ అభి ఆంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభం గణపతి సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహాలు ప్రతిష్టించడం జరిగింది, మూడు రోజులు పాటు సోమనపల్లి అంకుషాపూర్ ఉమ్మడి గ్రామ



ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మూడు రోజులు మహా అన్నదానం ఆలయ కమిటీ వారు నిర్వహించడం జరిగింది, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కి దేవేందర్ పటేల్ కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు భూపాలపల్లి గారు 10,116 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నందికొండ రామ్ రెడ్డి, పెంట రమేష్, పెద్దోజు రమణాచారి మీసేవ, పోతన వేన ఐలయ్య, అబ్బేంగుల శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, పెద్దోజు భీష్మాచారి మంద రాజయ్య, నందికొండ రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

ఆదిలాబాద్, జూన్03వుదయం ప్రతినిధి): గుడిహత్నూర్ అమరుల త్యాగ ఫలితం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఏస్ గ్రామం కమిటీ అధ్యక్షులు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షైక్ జామీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరించారు. దివంగత జయశంకర్, తెలంగాణ అమరవీరులకు ఘననివాళులర్పించారు. అయన మాట్లాడుతూ చరిత్ర తెలుసుకున్న వాడే భవిష్యత్తు చరిత్రను నిర్మిస్తాడని.. చరిత్ర తెలిసిన వాడే చరిత్రను నిర్మిస్తాడని ఆయన పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ కలెక్టరేట్ లో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

నిర్మల్, జూన్03వుదయం ప్రతినిధి): రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్తో కలిసి స్థానిక అమరవీరుల స్తూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ముథోల్, జూన్03వుదయం ప్రతినిధి): నిర్మల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

రామగుండం, జూన్03వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు సేవా పతకాలను ప్రకటించింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డీసీపీ కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకంకు ఎంపిక కావడంతో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు సేవా పతకంకు ఎంపికైన డీసీపీ కరుణాకర్ ను సీపీ అభినందించారు.

## చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

చొప్పదండి, జూన్03వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్టీ నష్టపోతుందని తెలిసిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అమరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ, జూన్03వుదయం ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గద్దె దగ్గర జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని పంచాయతీ సెక్రటరీని శాలువాలతో సన్మానించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పుట్టినరోజు ఘనంగా జరిపిన వీరాభిమాని కాపార్తి సాగర్



హుస్నాబాద్ జూన్03వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హరీష్ రావు టీం సభ్యులు బత్తుల జగ్జీవన్, కాపర్తి సాగర్ ఆధ్వర్యంలో నేడు మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు జరుపుకున్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంలో మాజీ మంత్రి హరీష్ రావు కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటులో తన యొక్క ప్రతిభతో ప్రజల మనసు చూరగొన్న ప్రజా నాయకుడని, అన్నారు మంచి మనసున్న హరీష్ రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. వారి రాజకీయ చతురత నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, నాయకులు ఎండి. అన్వర్, ఎండి. అయూబ్, కన్నోజు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు వాల సుప్రజ నవీన్, గోవిందు రవి, కొంకటి నళిని రవీందర్,బొజ్జ హరీష్, పెరుక భాగ్యరెడ్డి, నాయకులు గందె చిరంజీవి, లక్ష్మణ్ నాయక్, భోజు రవీందర్, గడిపే కొమురయ్య, కందుకూరి సతీష్, సదానందం, హరీష్ రావు అభిమానులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

. రైతులకు వరి విత్తనాల పంపిణీ
. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు
. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది
. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పెద్దవంగర, జూన్ 3 (వుదయం ప్రతినిధి):రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న ఫౌండేషన్ ఉచిత వరి విత్తనాలు , ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రైతుల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల ఫౌండేషన్ వరి విత్తనాలు రైతులకు ఉచితంగా అందించడం ద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడి సాధించేందుకు ఇది దోహదపడుతుంది అని అన్నారు.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన ఈ విత్తనాలు, కేవలం పంట దిగుబడిని పెంచడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పాలకుర్తి నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు అవసరమైనా, అందించేందుకు నేను ప్రతిస్పందిస్తాను. రైతు సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య రైతుల బలోపేతానికి ఉద్దేశించిందే అని తెలిపారు...ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక ఆశ్రయం. తలదాచుకునే చోటు కలగడం ద్వారా. వారి జీవితం లో స్థిరత్వం కలుగుతుంది. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలు ఎంతో మంది పేదలకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కలిగించనున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలిస్ స్టేషన్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, కేసు నమోదు,పై తొలిసారిగా స్పందించారు..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి ) డోర్నకల్:వుదయం దినపత్రిక స్పందించిన మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడుతూ నా 48 సంవత్సరాల రాజకీయ చరిత్రలో తొలిసారిగా అక్రమ కేసు నమోదు జరిగిందన్నారు..9 గంటలకు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ జరిగిందని ...11 గంటల సమయంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణకు వస్తున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వస్తున్న సమయంలో ఎవరికి ఆటంకం కలగకుండా బీఆర్ఎస్ పార్టీ నినాదాలు చేసుకుంటూ జెండా ఆవిష్కరణ దగ్గరికి వెళ్ళామని తెలిపారు..కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు ఎలాంటి ఆటంకం కల్పించలేదని కావాలనే మా పైన తప్పుడు కేసు నమోదు చేశారని మండిపడ్డారు..నాపైన మా నాయకుల పైన కేసు పెట్టడం పూర్తి అన్యాయమని దుర్మార్గమని ఎమ్మెల్యే దగ్గర కాంగ్రెస్ నాయకుల దగ్గర మార్కులు వేసుకోవడానికి సింపతి పొందడానికి మా పైన పెట్టిన కేసు తప్ప వేము చేసింది ఏమీ లేదని చెప్పారు..డోర్నకల్ పోలీసులు గొప్పతనంతోనే నా మీద తొలిసారిగా కేసు నమోదు చేశారని తెలిపారు..నన్ను నా కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా గాని చిరునవ్వుతో తీసుకుంటామని వచ్చేది మారోజులే అని మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన నాయకులను అధికారుల పేర్లను నోటుబుక్కులో రాసుకుంటున్నానని మా రోజులు వచ్చే వరకు ఓపికతో వేచి చూస్తామని చెప్పారు..

# జరలకు ఉచిత విద్యను అందించాలి

**–డీఈఓ రమేష్ కుమార్ కు టి యు డబ్ల్యూ (హెచ్143) వినతి**

నాగర్ కర్నూల్ జూన్ 03 (వుదయం ప్రతినిధి) జిల్లా లోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ మంగళవారం డీఈఓ రమేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరగా అందుకు స్పందించిన డిఇఓ సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ కు జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా





సర్క్యులర్ జారీ చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ సంఘం ఐజేయు జాతీయ నాయకులు జెమిని సురేష్, హౌదేకార్ ఉమా శంకర్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు లతోపాటు టియుడబ్ల్యూజే హెచ్143 తాలూకా మండల కమిటీల బాధ్యులు సభ్యులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఫోటో వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# దాత్రి ' సినిమా పోస్టర్ విడుదల



బెల్లంపల్లి, జూన్02 (వుదయం ప్రతినిధి)మంచిర్యాల కు చెందిన నూతన నటుడు లక్కీ వెంకట్, ఆధ్యశర్మ జంటగా నటించిన చిత్రం ' దాత్రి '%% ఈ మూవీకి గిరి పయ్యావుల నిర్మాత, దర్శకత్వం వహించారు. తాజాగా ఈ మూవీ నుంచి పాత్రల్ని పరిచయం చేశారు. ' దాత్రి' పోస్టర్‌ను లక్కీ వెంకట్, ఆధ్యశర్మ

జబర్దస్త్ జీవన్, తో కలిసి సోమవారం హైదరాబాద్ లో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం నిర్మాత గిరి పయ్యావుల మాట్లాడుతూ 'దాత్రి' ఓ మంచి అరుదైన దేవేషనల్ తో పాటు మంచి మ్యూజికల్ లవ్ స్టోరీ రాబోతోందన్నారు. ఈ చిత్రం అందరినీ సర్ ప్రైజ్ చేస్తుందన్నారు.

# మొక్కలు నాటిన ప్రిన్సిపల్!



హనుమకొండ, జూన్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) :
ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్సిసి విభాగాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలని ఆమె అన్నారు, సమాజంలో మొక్కలు నాటే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు ఎన్సిసి విద్యార్థులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మతాలను గౌరవిస్తూ పండగలం జరుపుకుందాం

– సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా




హనుమకొండ, జూన్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) : మనమందరం ఇతర మతాలను గౌరవించుకుంటూ పండగలను జరుపుకుందామని సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పిలుపునిచ్చారు. సెంట్రల్ జోన్ డిసిపి ఆధ్వర్యంలో వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్లీజ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సోదర భావంతో పండుగల వేళ పరస్పరం సహకరించుకోవాలని అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏసీపీలు నందిరాం నాయక్ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు.

గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహ.



ఖానాపురం జూన్03వుదయం ప్రతినిధి):
నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని లబ్ధిదారులకు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్, సీనియర్ నాయకుడు కోరే రాములు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నియామక పత్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సలహా సూచన మేరకు 14 మంది లబ్ధిదారులకు నియామక పత్రాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ఎంత మంది భక్తజనం

వేములవాడ,జూన్03వుదయం ప్రతినిధి):: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని సోమవారం 33వేల 393 మంది భక్తులు మధ్యాహ్నం 12: 30 గంటల వరకు దర్శించుకున్నారని ఈవో వినోద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజుకోవడంతో కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జూన్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి మంజుల అనే మహిళ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.



సదరు మహిళా లబ్ధిదారు కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానికుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నెల రోజుల్లో పూర్తయ్యే విధంగా చూడాలని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణ బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు సంబంధిత బిల్లు జమ అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. లిరేషన్ దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్లిఐనవోలులోని రెండో రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల సన్న బియ్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత పంపిణీ చేశారని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణం పరిధిలో ఎన్ని కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఆ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రేషన్ దుకాణానికి వచ్చిన కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బియ్యం రెగ్యులర్ గా తీసుకెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారుకు బియ్యం తూకం వేసి అందిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలన్నారు. ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ జరగాలని డీలర్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు,స్థానికులు పాల్గొన్నారు

## డివిజన్ల అభివృద్ధికి నిధులకు కేటాయించండి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో సమావేశమైన ఎమ్మెల్యే జిఎంఆర్.. వివిధ అభివృద్ధి పనులపై చర్చ..

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు జూన్03వుదయం ప్రతినిధి): బల్దియా పరిధిలోని భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని.. నూతన పారిశుద్ధ్య వాహనాలు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.మంగళవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి. జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనులపై చర్చించారు. పారిశుద్ధ విభాగంలో దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఉద్యోగులు, చనిపోయిన వారి స్థానాల్లో నూతన ఉద్యోగులను నియమించాలని కోరారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్, వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయని.. వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పూర్తయితే ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలకు



ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య విభాగంలో వాహనాల కొరత మూలంగా చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతోందని.. వెంటనే నూతన వాహనాలతో పాటు మినీ టిప్పర్లు, నిచ్చెనులతో కూడిన వాహనాలను కేటాయించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్.. అతి త్వరలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ ఈ శంకర్ నాయక్, డి ఈ నరేందర్, దేవేందర్, ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

కాసిపేట జూన్ 3 (వుదయం విలేకరి) మంగళవారం మండల కేంద్రంలో ముత్యం పల్లి రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారుప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు ఈ పథకం ద్వారా మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, జూన్ 2 వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడిందని తెలిపారు.



ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరుల కి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, రైతు సోదరులు ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని, కోరారు విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని కోరారు కార్యక్రమంలో జిల్లా క్యూఎస్ఇవి నోడల్ అధికారి డా. శ్రీకాంత్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, ప్రతిభ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

# హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య

పెద్దవంగర, జూన్ 3 (దయం ప్రతినిధి ):హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు మంజూరి ప్రొసీడింగ్ ఇస్తామని చెప్పి మంగళవారం కొంత మంది కే ఇవ్వడం అన్యాయమని అన్నారు.ప్రజలకు మేము ప్రజా పాలన అందిస్తామని చెప్పే కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో నే ఈ ప్రొసీడింగ్స్ యివ్వకపోవటం ప్రజా పాలన ఏ విధంగా ఔతుందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు.కొన్నిపథకాలు కొందరికే ఇచ్చుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్రం లో ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్




రెడ్డి ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో ప్రజలకు అందించక పోవడంతో పాటు రాష్ట్రం లో టైం పాస్ పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరాం సుదీర్ మాజీ సర్పంచ్ లు విశ్వనాథుల జ్ఞానేశ్వరా చారి, దుంపల జమున సమ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయ ,

కూకట్ల వీరన్న %రూజూ% డైరెక్టర్ అనపురం రవి, తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అణుదీప్, యూత్ నాయకులు జాటోతు శంకర్ , దారావత్ నవీన్, గద్దల వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి , మండల %ూజ% సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి , నాయకులు రాయారపు స్వామి, మంద పురి సతీష్ , గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు తది తరులు పాల్గొన్నారు.

# విత్తన షాపులలో నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలి.

విత్తన షాపుల తనిఖీలు, ఏవో. ఎస్ ఐ.



ఖానాపురం జూన్03వుదయం ప్రతినిధి): మండలంలో ఉన్న విత్తన షాపులలో నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని మండల ఏవో భోగ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి విత్తన షాపుల డీలర్లకు యజమానులకు తెలిపారు. మండలంలో ఉన్న విత్తన షాపులను స్థానిక ఎస్ఐతో కలిసి ఏవో విత్తన షాపులను తనకి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాల షాపుల యజమానులు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని విత్తన షాప్ యజమానులకు తెలుపుతూ, విత్తనాలను రైతులకు విక్రయించే షాపు యజమానులు తప్పనిసరిగా బిల్లును తైతులకు అందజేయాలని షాపు యజమానులకు తెలిపారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు తెలిపారు.

# ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చింది

నర్సాపూర్, జూన్ 2(ఎ.ఎం.ఎస్): మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్ లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం

గజ్వేల్, జూన్03వుదయం ప్రతినిధి): రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ సూచన మేరకు తోగుట మండలం ప్రాథమికోన్నత పాఠశాల పెద్ద మాసాన్ పల్లిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలియజేశారు. పది రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం గ్రామ పెద్దలు తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభమైంది. ముఖ్యంగా విద్యార్థుల దృష్టిని సెల్ ఫోన్ నుండి మరిపించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

దుబ్బాక, జూన్03వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక బస్టాండ్ ఆవరణలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్మెట ఎసురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియామ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలను అందించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం జూన్03వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మండలం పరిధిలోని జూకల్ గ్రామ శివారులోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చి రైతులకు ఆదుకునే ఉద్దేశంతో భాగంగా ఈరోజు రైతు విత్తనాలు అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లల్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలను స్ప్రేయర్లను స్పిన్లర్లను సబ్సిడీ ద్వారా అందిస్తానన్నారు రైతులు విత్తనాలను పొలాల్లో వేయడానికి తొందర పడవద్దని వర్షాలు మంచిగా కురిసిన తరువాత భూమి మంచిగా తడిసిన తరువాత విత్తనాలు పొలాలలో వేయాలని వారు అన్నారు గత పది సంవత్సరాలుగా రైతులకు సబ్సిడీ లేదు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ ఏడి నూతన కుమార్ మండల ఏవో గ్రామాల జేఈవోలు వ్యవసాయ సొసైటీలు రమేష్ శవాన్ తాహిర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పండర్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ నెహ్రూ నాయక్ సర్దార్ నాయక్ కిషన్ నాయక్ శ్రీకాంత్ రెడ్డి సాయిలు ఎస్సీలు అధ్యక్షులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అమరవీరులకు జోహార్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

దేవరకొండ, జూన్03వుదయం ప్రతినిధి): మర్రిగూడ మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, అమరవీరుల స్థూపం నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అమర వీరులకు జోహార్లు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి

దేవరకద్ర, జూన్03వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

## నిరుపేద నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు
## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

రాయపర్తి జూన్ 3 (వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,నిరుపేద కుటుంబాలైన నిజమైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు నెరవేరిందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ ర్యాలీని తీసి ఘన స్వాగతం పలికారు,ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం పట్టాలు ఇస్తున్నందున లబ్ధిదారులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ%శీ% పై విశ్వాసం పెరిగిందని పనితీరునూ ప్రశంస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మండల కేంద్రంలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనుహస్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, నియోజకవర్గంలో ఇప్పుడు 3500 ఇండ్లు నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇండ్లు అందిస్తామని తెలిపారు.గతంలో కూడా ఇండ్ల పట్టాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అనీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిజమైన పేదవారికి ఇల్లు అందుతున్నాయని,అర్హులైన అందరికీ ఇండ్లు అందించబడతాయని అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని,మరికొద్ది రోజులలో తెల్ల రేషన్ కార్డులు, ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, ఏవో వీరభద్రం, ఏటీఎం కిరణ్ కుమార్, పి ఆర్ ఏ ఈ శ్రీ ప్రియ, హౌసింగ్ డి ఈ , ఏ ఈ,లు ,బ్లాక్ అధ్యక్షుడు,మండలఅధ్యక్షుడు,అధికారులు,లబ్ధిదారులు స్థానిక ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ రాజ్యం అంటే.

**-అర్హురాలైన మహిళకు**
**-ఇందిరమ్మ ఇల్లుఇస్తామన్నారు.**
**-కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తుల్ల రజిత లిస్ట్ లో పేరు ఉన్నా కాంగ్రెస్ నాయకులు పేరు తీసేసినరని బోరున కంటతడి పెట్టిన మహిళ.**



పర్వతగిరి (అయినవోలు): వుదయం (ప్రతినిధి): ఒక తీరని కొరికే,కాయ కష్టం చేసైనా ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలనే కోరికతో ఉంటారు...అలాంటి తీరని కోరికను,వేము తీరుస్తా%శీ% అని ఆశచూపించితీరాసమయానికి ఇల్లు ఇవ్వకపోతే ఎంత మనోవేదనకు పేద ప్రజలు గురవుతారో ఈ తల్లి ఏడుపుచూస్తేఅర్థమవుతుంది. హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. వివరాల్లోకి వెళితే ప్రతి ఒక మనిషి కీ తీరని కొరికే,కాయ కష్టం చేసైనా ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలనే కోరికతో ఉంటారు...అలాంటి తీరని కోరికను అసెంబ్లీ ఎన్నికలో మేము ఇల్లు కట్టించి తీరుస్తా%శీ% అని ఆశ చూపించి ఓట్లు వేయించుకొని తీరా సమయానికి ఇల్లు ఇవ్వకపోతే ఎంత మనోవేదనకు పేద ప్రజలు గురవుతారో ఈ తల్లి ఏడుపు చూస్తేఅర్థమవుతుంది ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తుల్ల రజిత లిస్ట్ లో పేరు ఉన్నా హైదరాబాదులో పనిచేసి బతుకుతున్నందున ఊర్లో ఉండడం లేదని నాయకులు అధికారులకు చెప్పి పేరు తొలగించారని ఏడ్చుకుంటూ తన ఆవేదనను వెలిబుచ్చింది. ఇందిరమ్మ రాజ్యం అంటే అర్హురాలైన మహిళకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించకుండా కంట తడి పెట్టించడమేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# దుద్దెడలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



న్యూస్ కొండపాక జూన్ 3 (వుదయం ప్రతినిధి) మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలను కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు బిఆరెస్ నాయకులు. ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ రైతుబంధుసమితి కన్వీనర్ రాగాల దుర్గయ్య, జాగృతి నాయకులు అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య లు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సందించిన తరువాత ఏర్పడిన కెసిఆర్ ప్రభుత్వం లో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా, ఆరోగ్య శాఖ మంత్రిగా అహర్నిశలు కృషిచేసిన ప్రజానాయకుడు, ట్రబుల్ షూటర్ గా పేరు గాంచిన జనహృదయనేతఅయినా హరీష్ రావు జన్మదినము అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పండుగ రోజు అని అన్నారు.దుద్దెడ శంభూ దేవుని ఆశీస్సులతో హరీష్ రావు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుద్దెడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, నాయకులు పెద్ద అంకుల శ్రీనివాస్ గౌడ్, దోమల ఎల్లం, గురజాడ బాలాజీ, గోనె శ్రీనివాస్, అంబటి భానుచందర్, పబ్బోజు భాస్కర్, ఏమల్ల రాజిరెడ్డి, గొట్టే ఐలయ్య, గుండెల్లి ఆంజనేయులు, బొద్దుల తిరుపతి, నీల వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, పిడిశెట్టి శ్రీనివాస్, చిట్కుల సురేందర్ రెడ్డి, ఎలుక రాజిరెడ్డి, కానుగంటి రాజిరెడ్డి, సెల్లపురం కనకయ్య, దున్న సాయిలు, పిండి పవన్, రాముల భాను, గీరాయిపల్లి నరసింహారెడ్డి, సింగాటం రాములు, దోష నర్సింలు, మల్లమారి రవీందర్, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సున్నం భాస్కర్, కూరెళ్ళ భూపాల్ రెడ్డి, కోడెల మల్లేశం, వాసరి తిరుపతి, కోడెల యాదగిరి, కోడెల రవి ,నలగాం శ్రీకాంత్, పెరుగు అంజయ్య, నరిగొప్పుల లింగం, దొమ్మాట చంద్రశేఖర్, లదే ముత్యం, ముత్యాల కనకయ్య, ముత్యాల విష్ణు, దూస భాస్కర్, తాళ్లపల్లి కిరణ్, ఆకుల ప్రదీప్, నమ్మకపల్లి మల్లేశం, మజారుద్దీన్, మర్పడగ నరసింహారెడ్డి, కుసుంబ శేఖర్, పల్లె యాదగిరి, మిద్దె భాను గౌడ్, తిరుపతి శ్రీనివాస్ ముదిరాజ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వెలికట్ట వంశీ, చిక్కుడు భాను, పల్లె బాబు, కెమ్మసారం శ్యామ్, గాదగోని రాకేష్, గుర్రాల రాజు, బసవరాజు నవీన్ చందు, కెమ్మసారం సంతోష్, చిక్కుడు సాయి కిరణ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్ , బదనాపురం శేఖర్, ఉబుగూరు జైపాల్, ప్రసాద్, పుట్ట చంద్రం, తిరుపతి నర్సింలు తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెన్త్ టాపర్ కు పదివేల రూపాయల బహుమతి అందజేసిన మంత్రి



బెల్లంపల్లి, జూన్2 (వుదయం ప్రతినిధి) బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పురస్కారాల కు ఎం జె పి గురుకుల పాఠశాల తాండూరు 100 శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు అత్యధిక మార్కులు (583) సాధించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థి సి హెచ్ హర్షవర్ధన్ కి పదివేల రూపాయల బహుమతి తో పాటు ప్రిన్సిపాల్ యస్. వినోద్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇ.శ్రీధర్, గురుకుల కార్యదర్శి సైదులు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక:

## తహశీల్దార్ ఎల్ కృష్ణ



బెల్లంపల్లి, జూన్ 3 (వుదయం ప్రతినిధి) భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం చక్కని వేదికని బెల్లంపల్లి మండల తాహశీల్దార్ ఎల్ కృష్ణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం అంకుశం గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై ప్రజలు, రైతులు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తాహశీల్దార్ వారికి వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ఐ మురళీధర్, సర్వేయర్ వసంత రావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు

# రైతుల కోసమే నాణ్యమైన విత్తనాలు

## ఏవో సుస్మా



బెల్లంపల్లి, జూన్2 (వుదయం ప్రతినిధి)విత్తన స్వయం సమృద్ధి లక్ష్యంగా రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తుందని ఏవో సుస్మా అన్నారు. మంగళవారం తాండూరు మండలం కొత్తపల్లి రైతు వేదికలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాణయ్య,పార్టీ మండల అధ్యక్షుడు ఈసా, మాజీ ఎంపిపి శంకర్ తో కలిసి నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్, ధనలక్ష్మి, వసుధ, రైతులు పాల్గొన్నారు.


# మహెూన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు

**ప్రతి ఒక్కరికి రెండు గేదెలు**
**సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పని లేదు: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



మధిర జూన్ 3 (వుదయం ప్రతినిధి) ఇందిరా డెయిరీ నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసే ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, వెలుగు, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంత చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాటులు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# దారా బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మధిర జూన్ 3 (వుదయం ప్రతినిధి) మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఇటీవల గుండపోటుతో అకాల మరణం పొందగా వారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. బాలరాజు మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.కోట రాంబాబు, సూరంశెట్టి కిషోర్, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, కటికల సీతరామి రెడ్డి, నిడమనూరు వంశీ, అద్దంకి రవి, కర్నాటి రామారావు తదితరులున్నారు.

# మహెూన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు

**ప్రతి ఒక్కరికి రెండు గేదెలు**



సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పని లేదు: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర జూన్ 3 (వుదయం ప్రతినిధి) ఇందిరా డెయిరీ నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసే ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, వెలుగు, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంత చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాటులు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో 216 దరఖాస్తుల స్వీకరణ




జయశంకర్ భూపాలపల్లి జూన్ 03(వుయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాల్లో భాగంగా రైతుల వద్ద నుండి 216 దరఖాస్తులను స్వీకరించినట్లు మహాదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాలను నేటి నుండి గ్రామాల వారిగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా అన్నారం, తాళ్లగడ్డ అంబటిపల్లి, మేడిగడ్డ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు రెవెన్యూ సదస్సులో అన్నారం గ్రామంలో 125, తాళ్లగడ్డ గ్రామంలో 16, అంబటిపల్లి గ్రామంలో 74, మేడిగడ్డ గ్రామంలో 1 భూ సమస్య పరిష్కారం కోసం గ్రామాల్లోని రైతులు దరఖాస్తులు చేసుకోగా రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి.

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.



కోదాడ సూర్యాపేట జూన్ 3(వుదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిన్నటి నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో రెవెన్యూ సధస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు వ్రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తుల స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తాసిల్దార్ హరిప్రసాద్ , ఆర్ఐ జాజిరెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్ ,శ్రీశైలం సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమం ప్రారంభం

**– మండల వ్యవసాయ అధికారి దీప్తి ఆధ్వర్యంలో**



ఊర్కొండ న్యూస్ 3 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు మండల కేంద్రంలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా అమలు పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమం భాగంగా నాగరకర్నూల్ జిల్లా, ఉర్కొండ మండలం, రెవల్లీ గ్రామంలో విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ చారి (అసోసియేట్ ప్రొఫెసర్ రాజేంద్రనగర్), కె. పి దీప్తి (వ్యవసాయ అధికారి– ఉర్కొండ మండలము), %రాజూ% లు అరుణ, మనోజ్, ఆంజనేయులు, బాలరాజు, మనసా, అనూష) పాల్గొన్నారు మరియు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10–15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2–3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి.ఈ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది.ఈ విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2–3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది.





# బిజినెస్



## బంగారం ధర రూ. 12,000 తగ్గుతుందా?

కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా బంగారం ధర చాలా హెచ్చుతగ్గులకు లోనవుతోంది. కొన్ని రోజుల క్రితం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. ఆ తర్వాత ధరలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం బంగారం ధర 10 గ్రాములకు 97,000 రూపాయలుగా ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో బంగారం ధర దాదాపు 12,000 రూపాయల వరకు తగ్గవచ్చు. బంగారం ధర 10 గ్రాములకు 80,000 నుండి 85,000 రూపాయల మధ్య ఉండవచ్చని చెబుతున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఏప్రిల్–మే నెలల్లో బంగారం ధర 10 శాతం మెరుగుదల కనిపించింది. కానీ రాబోయే కాలంలో ప్రస్తుత రేటు వద్ద రూ. 12,000 తగ్గుదల కనిపించవచ్చు. బంగారం రూ. 80,000, రూ. 85,000 మధ్య ఉండవచ్చు. పాకిస్తాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ తర్వాత బంగారం ధరలు తగ్గాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,000 తగ్గింది. ఇప్పుడు రాబోయే కాలంలో బంగారం మరింత చౌకగా మారవచ్చు. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. 1. బంగారం ధరలు పెరిగినప్పుడు, మార్కెట్లో లాభాలు వస్తుంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లు పెరిగాయి. దీనివల్ల లాభాలు ఆర్జించడానికి బంగారాన్ని అమ్మే అవకాశం ఉంటుంది. ఇది బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతుంది. 2. ప్రపంచ సంఘటనలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. ప్రపంచ స్థాయిలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పుడల్లా బంగారం ధర పెరుగుతుంది. కానీ ప్రస్తుతం అమెరికా సుంకాలపై తన వైఖరిని మృదువుగా చేసింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. దీని వలన బంగారం ధర తగ్గుదల ఉండవచ్చు. 3.బంగారం ధరలో ఆర్‌బిఐ ద్రవ్య విధానం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జూన్ 6న ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం



జరుగుతోంది. ఈ సమావేశంలో ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించే అవకాశం ఉంది. ఈ పరిస్థితి బంగారం ధరపై ప్రభావం చూపవచ్చు. ధరలో తగ్గుదల ఉండవచ్చు. 4. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీ రేట్లను తగ్గించాలని ఫెడ్‌పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారు. ఫెడ్ రేట్లను తగ్గిస్తే బంగారానికి మద్దతు లభిస్తుంది. కానీ ప్రస్తుతం ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం లేదు. వడ్డీ రేట్లలో కోత ఉంటే బంగారం ధర తగ్గవచ్చు.

## లోన్స్ రికవరీ కోసం ఈ ఐదు బ్యాంకులు సరికొత్త ప్రణాళిక..




PNB, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా ఐదు బ్యాంకులు రూ. 5 కోట్ల కంటే తక్కువ రిటైల్, MSME రుణాల రికవరీ కోసం ఒక ఉమ్మడి కలెక్షన్ ఏజెన్సీని సృష్టించే ప్రణాళికపై పనిచేస్తున్నాయి. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ప్రస్తుతానికి ఈ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – ఒక సంస్థను ఏర్పాటు చేస్తాయి. ఇది రుజువు ఆధారంగా ఉంటుంది. తరువాత ఇతర బ్యాంకులు దానిలో చేరతాయి. నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరహాలో దీనిని ఏర్పాటు చేయడం ఉద్దేశ్యం ఏమిటంటే, ఇది బ్యాంకులు కోర్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా ఒకే రుణం తీసుకున్న వ్యక్తి అనేక బ్యాంకుల నుండి డబ్బు తీసుకున్నప్పుడు. ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. పీఎన్‌బి మోసం కేసుతో సహా ఇలాంటి కేసులు చాలా ఉన్నాయి. బ్యాంకుకు ఈ మోసం గురించి చాలా ఆలస్యంగా తెలిసింది.

ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. ప్రజలకు ఇచ్చే రుణాలలో బ్యాంకులు చిక్కుకోవడం చాలా సాధారణం. కానీ రుణం చిక్కుకున్నప్పుడు దానిని తిరిగి పొందడం చాలా కష్టం అవుతుంది. కానీ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి వచ్చి నిలిచిపోయిన రుణాలను తిరిగి పొందడానికి ఒక వ్యూహాన్ని రూపొందించాయి. SBI,

## ఈ బ్యాంకు కస్టమర్లకు అదిరిపోయే గుడ్ న్యూస్..





పట్టణ, సెమీ అర్బన్ లేదా గ్రామీణ ప్రాంతాల్లో కనీస బ్యాలెన్స్ కోసం ప్రతి బ్యాంకు తన కస్టమర్లకు వేర్వేరు నియమాలను కలిగి ఉందని గమనించడం ముఖ్యం. దీనికి సంబంధించి బ్యాంకు ఎప్పటికప్పుడు మార్పులు చేస్తుంది. ఇప్పటివరకు ఏ బ్యాంకులోనైనా నియమం ఏమిటంటే మీరు ఒక నెలలో కొంత మొత్తాన్ని నిర్వహించకపోతే దానికి మీరు మినిమమ్ బ్యాలెన్స్ లేని కారణంగా పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకు ద్వారా పెద్ద ఉపశమనం లభించబోతోంది.

ఇప్పుడు మీకు బ్యాంకులో కనీస బ్యాలెన్స్ లేకపోయినా మీరు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. పొదుపు ఖాతాలో కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించాలనే నియమాన్ని నెరవేర్చాల్సిన అవసరం లేదని కెనరా బ్యాంక్ ప్రకటించింది. పొదుపు ఖాతాలు, ఎన్నారై పొదుపు ఖాతాలు, సాలరీ అకౌంట్స్‌లలో మినిమమ్ బ్యాలెన్స్ నిర్వహించనందుకు బ్యాంకు కస్టమర్లకు ఇకపై ఛార్జీ విధించదని కెనరా బ్యాంక్ తెలిపింది. జూన్ 1, 2025 నుండి ఇది అమలులోకి వచ్చిందని బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. గతంలో ఒక నెలలో ఖాతాలో నిర్దిష్ట కనీస బ్యాలెన్స్ నిర్వహించనందుకు బ్యాంక్ ఛార్జీ విధించేది. ఈ నియమాన్ని కెనరా బ్యాంక్ ప్రస్తుతానికి ప్రారంభించింది. బ్యాంకు ఈ చొరవ తర్వాత ప్రజలకు ఉపశమనం లభిస్తుందని భావిస్తున్నారు. ఎందుకంటే చాలా మంది కనీస బ్యాలెన్స్ షరతులను నెరవేర్చలేకపోతున్నారు. దీని కారణంగా వారు ప్రతి నెలా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. పట్టణ, సెమీ అర్బన్ లేదా గ్రామీణ ప్రాంతాల్లో కనీస బ్యాలెన్స్ కోసం ప్రతి బ్యాంకు తన కస్టమర్లకు వేర్వేరు నియమాలను కలిగి ఉందని గమనించడం ముఖ్యం. దీనికి సంబంధించి బ్యాంకు ఎప్పటికప్పుడు మార్పులు చేస్తుంది. అందువల్ల మీరు ఖాతా కలిగి ఉన్న బ్యాంకు నియమాలను క్రమం తప్పకుండా తెలుసుకోవడం ముఖ్యం. మీరు కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే కొన్ని బ్యాంకులు మీకు చెక్ బుక్ లేదా నెట్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలను నిరాకరించవచ్చు.

## నష్టాల్లోకి జారుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ సూచీలు లాభాల్లో ప్రారంభమైనప్పటికీ వాణిజ్య ఆందోళనల కారణంగా తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. దీంతో తొలుత లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఇప్పుడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 153 పాయింట్ల నష్టంతో 81,184 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 51 పాయింట్ల నష్టంతో 24,664 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, బజాజ్‌ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌యూఎల్, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండిస్ట్రీస్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎటర్నల్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎంఅండ్ఎం, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, టైటాన్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 85.55 వద్ద ప్రారంభమైంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.95 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,364 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ 500.. 0.41 శాతం, నాస్‌డాక్ 0.67 శాతం, డోజోన్స్ 0.08 శాతం లాభపడ్డాయి. ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు అదే బాటలో పయనిస్తున్నాయి. హాంగ్‌సెంగ్ 1.41 శాతం, షాంఘై 0.52 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ 0.39 శాతం, జపాన్ నిక్కీ 0.20 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,589



కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.5,314 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

## రూ.40వేల కోట్ల ఎగుమతులకు దెబ్బ

ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆ రంగం పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌ఫోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. ప్రస్తుతం యుఎస్‌కు ఏడాదికి 5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి



చేస్తోంది. మార్చి 18 నుంచి అమలు చేస్తోన్న 25 శాతం సుంకాలతో ఇప్పటికే గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న భారత ఎగుమతుదారులపై తాజా పెంపు మరింత ప్రతికూలతలను పెంచనుంది."ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని యుఎస్ అమలు చేస్తే ఆ వస్తువుల ఎగుమతులు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. ఇది ఎగుమతుల తగ్గుదలకు దారి తీయవచ్చు".

అని ఇవిపిసి ఇండియా పంకజ్ చద్దా అన్నారు. మరోవైపు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌పై ఈ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు భారత అల్యూమినియం ఇండిస్ట్రీని దెబ్బతీయనున్నాయని అల్యూమినియం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆందోళన వ్యక్తం చేసింది.

## అదానీ గ్రూప్‌పై అమెరికా దర్యాప్తు తోసిపుచ్చిన అదానీ గ్రూప్

గౌతమ్ అదానీ గ్రూప్ మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్‌లోని తన ముంద్రా రేవు ద్వారా కొన్ని కంపెనీలు ఇరాన్ ఎల్‌పీజీ దిగుమతి చేసుకునేందుకు సహాకరించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించినట్టు వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనం ప్రచురించింది. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇరాన్ నౌకలు ఏవీ కూడా ఎల్‌పీజీతో తమ రేవులకు రాలేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తమపై అమెరికా సంస్థలు దర్యాప్తు జరుపుతున్న విషయం కూడా తమకు తెలియదని తెలిపింది. కొన్నిసంస్థలు దురుద్దేశాలతో తమపై కావాలనే ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ప్రచారం చేస్తున్నాయని అదానీ గ్రూప్ తెలిపింది. 'మా రేవుల ద్వారా ఇరాన్ నుంచి వచ్చే ఎలాంటి సరుకుల ఎగుమతి, దిగుమతులను అనుమతించడం లేదు. అది మా విధానపరమైన నిర్ణయం. ఇరాన్ జెండాతో వచ్చే నౌకలు లేదా నేరుగా ఇరాన్ రేవుల నుంచి వచ్చే నౌకలు అన్నిటికి ఇది వర్తిస్తుంది' అని తెలిపింది. దేశంలో రుణ విభాగాన్ని ఉత్తేజితం చేయడంతో పాటు పలు రకాల అస్థిరతలను దీటుగా ఎదుర్కొనగల శక్తి కల్పించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఈసారి అర శాతం మేరకు రెపోరేటును తగ్గించవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. బుధవారం ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశాలు ప్రారంభమవుతాయి. శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఎంపీసీ నిర్ణయాలను ప్రకటించనున్నారు.

# జాతీయం – అంతర్జాతీయం



## అక్రమ వలసదారులు వెనక్కి.. బంగ్లాదేశ్‌కు రెండువేల మందికి పైగా తరలింపు

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా తనిఖీ చేసిన తర్వాత రెండు వేల మందికి పైగా అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను భారత అధికారులు వెనక్కి పంపించారు. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని చెప్పాయి. త్రిపుర, మేఘాలయ, అసోంలోని బంగ్లాదేశ్ సరిహద్దులో ప్రభుత్వ చర్యలు జరుగుతున్నట్టు వెల్లడించాయి. ఇలా వెనక్కి పంపివేయబడినవారిలో గుజరాత్ నుంచే దాదాపు సగం మంది ఉన్నారని వివరించాయి. ఢిల్లీ, హర్యానాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వలసదారులను వెనక్కి పంపారు. మిగిలినవారిని అసోం, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి తరలించినట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. "ఇది కొనసాగుతున్న ప్రక్రియ. గణనీయమైన ఆర్థిక కార్యకలాపాలు కలిగిన నగరాలు ఉన్న అన్ని రాష్ట్రాలు.. వారి పత్రాలను ధృవీకరించిన తర్వాత అలాంటి అక్రమ వలసదారులను పట్టుకుంటున్నాయి. ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ దిశలో దృష్టిసారించిన ప్రయత్నం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇది వేగం పుంజుకున్నది. అక్రమ వలసదారులను ఎక్కువ సంఖ్యలో వెనక్కి పంపిన విషయంలో గుజరాత్ మొదటి స్థానంలో ఉన్నది. తర్వాత ఢిల్లీ, హర్యానాలు ఉన్నాయి. రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి" అని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అక్రమ వలసదారులని ఆరోపిస్తూ వివిధ ప్రాంతాల నుంచి ఐఏఎఫ్ విమానాలలో సరిహద్దులకు తరలించి, సరిహద్దు వెంబడి తాత్కాలిక శిబిరాల్లో ఉంచటానికి బీఎస్ఎఫ్‌కు అప్పగిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. అవసరమైతే వారికి ఆహారం, కొంత బంగ్లాదేశ్ కరెన్సీని అందిస్తారు. కొన్ని గంటల నిర్బంధం తర్వాత వారి దేశంలోకి తిరిగి పంపించబడతారని అధికారిక వర్గాలు వివరించాయి.

## పేదరికంలో మగ్గిపోతున్న 40 శాతంపైగా చిన్నారులు



ఈక్వెడార్‌లో 40 శాతానికిపైగా చిన్నారులు పేదరికంలో మగ్గిపోతున్నారు. జూన్ 1వ తేదీ ఈక్వెడార్ బాలల దినోత్సవం. ఈ సందర్భంగా దక్షిణ అమెరికాలోని ఈక్వెడార్‌లో ఎంతమంది చిన్నారులు పేదరికంలో మగ్గిపోతున్నారనే సమాచారాన్ని తాజాగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ సెన్సెస్ (ఇనెక్) ప్రచురించింది. ఈ ఇనెక్ తాజా డేటా పక్రారం.. ఈక్వెడార్ ప్రభుత్వం కనీస ప్రాథమిక అవసరాలైన విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం వంటివి కూడా తీర్చకపోవడంతో 49.4 శాతం మంది పిల్లలు పేదరికంలో జీవిస్తున్నారు. వీటినిబట్టి చూస్తే.. ఆ దేశంలో కచ్చితంగా వ్యూహాత్మక ప్రజావిధానాలను అమలు చేయాలని, వాటిని ద్వారా బాల్యాన్ని సురక్షితంగా కాపాడుకోగలమని ఈ సమాచారం తెలియజేస్తోందని ఇనెక్ డేటా తెలిపింది. కాగా, 2025 నాటికి ఈక్వెడార్‌లో 3.5 మిలియన్ల చిన్నారులు ఉంటే అందులో 1.8 మిలియన్లు బాలురు, 1.7 మిలియన్ల మంది బాలికలు పేదరికంలో ఉంటారని గతంలోనే అంచనావేయబడింది. ఇక దేశంలో 2.2 మిలియన్లకు పైగా కుటుంబాల్లో ఒక బిడ్డకు అయినా సరైన పోషకాహారం లభించదని అంచనా వేయడం జరిగింది. ఇప్పుడు రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల్లో 19.3 శాతం మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని తాజా ఇనెక్ నివేదిక వెల్లడించింది. ఆర్థిక అసమానతల వల్ల దేశంలో సగం శాతం మంది చిన్నారులు కనీస అవసరాలు తీరక పేదరికంలో ఉంటే.. మరోవైపు సగం శాతం మంది చిన్నారులు ఇంటర్నెట్, మొబైల్ వాడకంలో చురుకుగా ఉన్నారని ఇనెక్ డేటా తెలిపింది. సుమారుగా 52.5 శాతం ఇంటర్నెట్, 48.8 శాతం మొబైల్ ఫోన్, 25 శాతం కంప్యూటర్, 10 శాతం ట్యాబ్స్ ఉపయోగిస్తున్నారని ఇనెక్ తెలిపింది.

## ఏకాభిప్రాయాన్ని ఉల్లంఘిస్తున్నారు!

జెనీవాలో అమెరికా, చైనా మధ్య ఆర్థిక, వాణిజ్య చర్చల సందర్భంగా కుదిరిన ఏకాభిప్రాయాన్ని అమెరికా తీవ్రంగా ఉల్లంఘిస్తోందని చైనా విమర్శించింది. చైనాపై వరుసగా పలు వివక్షాపూరితమైన, ఆంక్షలతో కూడిన చర్యలను తీసుకుంటోందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం విమర్శించారు. ఎఐ చిప్ ఎగుమతుల నియంత్రణలపై మార్గదర్శకాలు జారీ చేయడం, చైనాకు కంప్యూటర్ చిప్ డిజైన్ సాఫ్ట్‌వేర్ విక్రయాలను నిలుపుచేయడం, చైనా విద్యార్థులకు వీసాలను రద్దు చేయడం వంటి చర్యలు అందులో వున్నాయని ఆయన చెప్పారు. జనవరి 17న ఇరు దేశాల అధిపతుల మధ్య ఫోన్‌కాల్ సందర్భంగా కుదిరిన అవగాహనను ఈ చర్యలన్నీ తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని ఆయన తెలిపారు. తద్వారా చైనా చట్టబద్ధమైన హక్కులకు, ప్రయోజనాలకు తీవ్రంగా హాని కలుగుతోందని చెప్పారు. "తన సొంత చర్యలపై స్పందించడానికి బదులుగా అమెరికా%ొ% ఏకాభిప్రాయాన్ని ఉల్లంఘిస్తోందంటూ చైనాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోంది. ఇది వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తోంది. ఏ మాత్రమూ సమర్థనీయం కాని ఈ ఆరోపణలను చైనా నిర్ద్వందంగా తిరస్కరిస్తోంది." అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికా పరస్పర టారిఫ్‌లకు వ్యతిరేకంగా తీసుకున్న సంబంధిత టారిఫ్‌లు, టారిఫ్‌యేతర చర్యలను చైనా రద్దు చేయడమో లేదా నిలుపు చేయడమో జరిగిందని చైనా వాణిజ్య శాఖ ప్రతినిధి తెలిపారు. చైనాతో కలిసి పనిచేయాల్సిందిగా ఆయన అమెరికాను కోరారు. తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, చర్యలను సరిదిద్దుకోవాలన్నారు. అమెరికా తన తీరును మార్చుకోకపోతే చైనా కచ్చితంగా తీవ్రంగానే వ్యవహరించాల్సి వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## జైలు నుంచి 200 మంది ఖైదీలు పరారీ..

పాకిస్థాన్‌లో మాలిర్ జిల్లా జైలు నుంచి సుమారు 216 మంది ఖైదీలు పరారీ అయ్యారు. సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. భూకంపం రావడంతో జైలు గోడ కూలిపోయింది. దీంతో ఆ జైలు గదుల్లో ఉన్న ఖైదీలు పరారీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఆదివారం నుంచి భూప్రకంపనలు రావడంతో ఖైదీల్లో ఆందోళన మొదలైంది. అయితే మాలిర్ జైలు పరిసర ప్రాంతాల్లో భారీగా తుపాకీ శబ్దాలు వినిపించాయి. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, దాదాపు 216 మంది ఖైదీలు జైలు నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తోంది. జైలులో ఖైదీలు ఒక్కసారిగా పోలీసు అధికారులపై దాడికి దిగి, వారిని గాయపరిచి ఈ దారుణానికి ఒడిగట్టారని సమాచారం. ఈ క్రమంలో జైలు ప్రాంగణంలో పెద్ద ఎత్తున కాల్పులు కూడా జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఖైదీల దాడిలో తీవ్రంగా గాయపడిన ఒక పోలీసు అధికారి పరిస్థితి విషమంగా ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు, తప్పించుకున్న ఖైదీల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు సుమారు 86 మంది ఖైదీలను తిరిగి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మిగిలిన వారి కోసం వేట కొనసాగుతోంది. జైలు డీఐజీ హసన్ సెహ్టో మీడియాతో మాట్లాడుతూ, "జైలు మొత్తాన్ని సీల్ చేశాం. ఈ ఘటనలో కొంతమంది ఖైదీలు, పోలీసులు గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. పాకిస్థాన్ రేంజర్లు, పోలీసులు, ఎఫ్‌సీ (ఫ్రాంటియర్ కార్ప్స్) సిబ్బంది పెద్ద ఎత్తున జైలు వద్దకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ప్రభుత్వ బడ్జెట్ కంటే.. ఆరోగ్య బీమా ఖర్చులే ఎక్కువ

న్యూఢిల్లీ : భారతదేశంలోని ప్రజలు ఆరోగ్య బీమాకు చెల్లించే డబ్బు (ప్రీమియం), ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యం కోసం ఖర్చు చేసే మొత్తం కంటే ఎక్కువగా ఉంది. ఇది దేశంలో ఆరోగ్య సేవలు ఎలా మారుతున్నాయో సూచిస్తుంది. ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ అండ్ డెవలెప్‌మెంట్ అథారటి ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) వార్షిక నివేదిక,యూనియన్ బడ్జెట్ నివేదికల విశ్లేషణ ప్రకారం.భారతదేశ వైద్య రంగంలో పెద్ద మార్పు జరుగుతోంది. ప్రజలు చెల్లించే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు 2021-22, 2022-23 సంవత్సరాల్లో దేశ ఆరోగ్య బడ్జెట్‌ను మించిపోయాయి. 2018-19లో ఇన్సూరెన్స్ ప్రీమియంలు 84,704 కోట్లు ఉంటే, 2023-24 నాటికి అవి 1,41,528 కోట్లకు చేరాయి. అదే సమయంలో ఆరోగ్య బడ్జెట్ 98,418 కోట్ల నుండి 1,07,680 కోట్లకు మాత్రమే పెరిగింది. 2025-26లోఆరోగ్య రంగానికి కేటాయించింది 99,858.56 కోట్లు మాత్రమే.కానీ ప్రభుత్వం ఆరోగ్యంపై ఖర్చు చేసే డబ్బు జిడిపి లో కేవలం1.5% మాత్రమే.ఇది 2.5% ఖర్చు చేయాలనే లక్ష్యం కంటే చాలా తక్కువ.ఇన్సూరెన్స్ కవరేజ్ ఎక్కువ మందికి లేదు.ఆరోగ్య సేవలు భీమా ఉన్నవారికే పరిమితం కానున్నాయి.ఇన్సూరెన్స్ ఉన్నవాళ్లకూ అన్ని ఖర్చులు కవర్ కావడం లేదు.ప్రభుత్వ ఆరోగ్య సేవలు బలహీనంగా ఉండటం వల్ల ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడ్డం పెరుగుతోంది.ఫలితంగా పేదలు,మధ్యతరగతి ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఆరోగ్య బడ్జెట్ పెంచాలని, ప్రజలకు మెరుగైన, చౌకైన వైద్య సేవలు అందించాలని నిపుణులు చెబుతున్నారు. లేకపోతే ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండదని హెచ్చరిస్తున్నారు.



## అవినీతి వ్యతిరేక ఆందోళనలతో హోరెత్తిన వీధులు

అవినీతికి వ్యతిరేకంగా సెర్బియాలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యార్థుల ఆందోళనలు ఏడునెలల మార్క్‌కు చేరడంతో ఆదివారం దేశ రాజధాని బెల్‌గ్రేడ్‌తో పాటు 30కి పైగా నగరాల్లో వేలాది మంది విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. బెల్‌గ్రేడ్‌లోని సావానదిపై రెండు బ్రిడ్జీలను దిగ్బంధించడంతో పాటు పలు రహదారులను అడ్డుకున్నారు. గతేడాది నవంబర్‌లో ఉత్తర సెర్బియాలో రైల్వే స్టేషన్‌పై కాంక్రీట్ స్లాబ్ కూలిపోవడంతో 16మంది మరణించిన సంగతి తెలిసిందే. స్లాబ్ నిర్మాణంలో ప్రభుత్వ అవినీతిని ఎండగడుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం భారీ ర్యాలీతో పాటు ఆ ఘటనలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. సెర్బియా మేల్కొందని, ఇకపై నిశ్శబ్దంగా ఉండమని, లంగిపోయేది లేదని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. న్యాయం కోసం, చట్టపాలన కోసం పోరాడుతూనే ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. బాల్కన్ దేశంపై పట్టును సవాలు చేయడంతో పాటు అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ ముందస్తు పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పాక్‌పై భారత్ ఆపరేషన్ సింధూ... ఖరీఫ్ పంటలకు నీటి కటకట



పాకిస్థాన్ భారత్‌పై దూకుడుకు దిగింది కానీ, ఈ క్రమంలో కమ్ముకొస్తున్న సింధూ ముప్పును గుర్తించలేకపోయింది. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ ఓ వైపు సిందూర్ ఆపరేషన్‌తో పాక్‌పై విరుచుకుపడింది. దౌత్య బహిష్కరణతో పాటు అత్యంత కీలక రీతిలో సింధూ నదీజలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు, ఇక ఇక్కడి నుంచి సింధూ జలాలు అటువైపు వెళ్లవని ప్రకటించింది. దీనితో సిందూర్‌తో పోలిస్తే పాకిస్థాన్‌కు ఇప్పుడు సింధూ ఎఫెక్ట్ బాగా పడింది. ఇప్పటి ఖరీఫ్ పంటల కాలానికి నాట్లు వేసుకోవడంలో చిక్కులు ఎదుర్కోనుంది. భారత్ కీలక నిర్ణయంతో సింధూ నదీ వలయంలో అవసరం అయిన జలాలు అందుబాటులోకి రావడం కష్టం కానుంది. దీనితో నాట్లు వేసుకునే పనులకు గడ్డు పరిస్థితి ఏర్పడనుంది. భారత్‌పై వ్యతిరేక చర్యలు, అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రయోజనాల రక్షణకు పాటుపడుతున్న షెహబాజ్ ప్రభుత్వం పొంచి ఉన్న పంట ముప్పును సరిగ్గా పసికట్టలేకపోతోంది. సింధూ, జీలం చెనాబ్ నదులకు ప్రవాహాలు తగ్గుముఖం పట్టాయి. దీనితో అనుసంధాన భూముల్లో పంటలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడనుంది. తమ పలు జలాశయాలలో నీటి మట్టం తగ్గిందని ఇటీవలే పాకిస్థాన్ జల వ్యవహారాల విభాగం తెలిపింది. ఎగువన భారత్ నుంచి జలం నిలిపివేతతో క్రమేపీ పాక్‌లో ప్రవహించే నదులలో జలం లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతోంది. సోమవారంతో పాకిస్థాన్ పంజాబ్ ప్రాంతంలోని సింధూ నది వ్యవస్థలో నీటి మట్టం దాదాపు 11 శాతం తగ్గుముఖం పట్టిందని అధికారికంగా ప్రకటించారు. ఖరీఫ్ పంటల నాట్లకు నీటి అవసరం ఎంతైనా కావాలి. రాబోయే రోజులలో నీటి మట్టం మరింత తగ్గితే పరిస్థితి ఏమిటనేది అధికారుల కన్నా స్థానిక ప్రజలను తీవ్రస్థాయిలో కలవరపరుస్తోంది. వాతావరణ పరిస్థితుల వల్ల పాకిస్థాన్‌కు నైరుతి రుతుపవనాలు రావడం మరో నాలుగు వారాలకు కానీ వీలుకాదు. అప్పటికైనా వర్షాల పరిస్థితి ఏమిటనేది ఆందోళనకరం అయింది. జూన్ చివరి నాటికి కానీ వర్షాలు రావు. అప్పటివరకూ నాట్ల పని అయోమయం అవుతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ పరిస్థితిని గమనించే ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ వేదికల నుంచి తరచూ సింధూ జలాల ఒప్పందం అమలు జరిగితీరాల్సిందే అని చెపుతున్నారు. అయితే భారత్ ఏ పరిస్థితుల్లో ఒప్పందం నుంచి వైదొలిగిందనే కారణాలను ఆయన విలేకరులు ప్రశ్నించినా చెప్పలేని సంకట స్థితి ఉంది.

## అతి త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం



భారతదేశం-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుంకాల ప్రతిష్టంభన నేపథ్యంలో చర్చలు ఊపందుకున్నాయని, రెండు దేశాలకూ ఆమోదయోగ్యమైన ఉమ్మడి ప్రయోజనాలపై ఏకాభిప్రాయం కుదిరిందని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక (యూఎస్ఐఎస్‌పీఎఫ్) ఎనిమిదో వార్షిక సదస్సులో పాల్గొన్న లుట్నిక్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సమీప భవిష్యత్తులోనే కుదురుతుందని మీరు ఆశించవచ్చు" అని అన్నారు. ట్రంప్ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వాణిజ్య లోటుకు కారణమవుతున్నాయన్న ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, చైనా మినహా ఇతర దేశాలపై ఈ సుంకాలను జూలై 8 వరకు 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో తమ వస్తువులపై అమెరికా విధించిన 26 శాతం అదనపు సుంకం నుంచి భారత్ పూర్తి మినహాయింపు కోరుతోంది. ఈ నేపథ్యంలో జూలై 8 లోపు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయని వార్తలు వస్తున్న తరుణంలో లుట్నిక్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ భారత్, అమెరికా పరస్పరం ఒకరి వ్యాపారాలకు మరొకరు ప్రాధాన్యంతో కూడిన మార్కెట్ ప్రవేశం కల్పించాలని కోరుకుంటున్నాయని, ఇరు దేశాల బృందాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. కాగా, ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌లో పర్యటిస్తోంది. గత నెలలో, భారత ప్రధాన సంప్రదింపుల అధికారి, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించారు. వాణిజ్య చర్చలకు మరింత ఊతమిచ్చేందుకు వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు.

## ఐసిహెచ్చర్ కుంభకోణంలో పరివార్ శక్తులు

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లోకి చొరబడిన సంఘ్ పరివార్ చరిత్రను వక్రీకరించడంతోపాటు అక్కడ భారీ కుంభకోణాలకు పాల్పడుతోంది. తాజాగా భారత చారిత్రక పరిశోధనా మండలి (ఐసిహెచ్ఆర్) లావాదేవీలకు సంబంధించి జరిపిన ఆడిట్‌లో రూ.14.03 కోట్ల మేరకు ఆర్థిక అవకతవకలు వెలుగుచూశాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాల కాలంలో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన అఖిల భారతీయ ఇతిహాస్ సంకలన్ యోజన (ఎబిఐఎస్‌వై)కు చెందిన పలువురు సభ్యులు న్యూఢిల్లీలోని




ఐసిహెచ్ఆర్‌లో కీలక పదవుల్లో నియమితులయ్యారు. భారత చరిత్రను తిరగరా యాలన్న సంఘ్ పరివార్ లక్ష్యంలో వీరు భాగ స్వాములయ్యారు. ఆర్ఎస్ఎస్ ఢిల్లీ కార్యాలయంలోనే ఎబిఐఎస్‌వై కార్యాలయం కూడా ఉంది. ఆర్ఎస్ఎస్ సానుభూతిపరులతో నిండిన ఈ సంస్థ సభ్యుల నేతృత్వంలో ఐసిహెచ్ఆర్ లో సైద్ధాంతిక మార్పులు చోటు చేసుకున్నాయి. వాటితోపాటే అవినీతి, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవి కావడంతో కేంద్ర ప్రభుత్వం వీటిని పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చింది. ఐసిహెచ్ఆర్‌లో అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎబిఐఎస్‌వైకి చెందిన నలుగురు సభ్యులపై మే ప్రారంభంలో కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) అభియోగాలు మోపింది. వీరితోపాటు మరో 11 మంది ప్రస్తుత, మాజీ అధికారులపై పెనాల్టీ ప్రొసీడింగ్స్ ప్రారంభించా ల్సిందిగా (జరిమానాలు విధించేందుకు చర్యలు) విద్యా శాఖకు సూచించింది.

### ఆర్ఎస్ఎస్ నాయకుడి రెచ్చగొట్టే ప్రసంగం ..

బెంగళూరు : శాంతియుత వాతావరణాన్ని చెడగొడుతూ మత ఉద్రిక్తతను రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేశారన్న ఆరోపణలపై ఆరెస్సెస్ నాయకుడిపై పోలీసులు కేసును నమోదు చేశారు. దక్షిణ కన్నడలోని బంట్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతనెల 1న మంగళూరులో హత్యకు గురైన హిందూత్వ కార్యకర్త, రౌడీషీటర్ షుహాస్ శెట్టి సంతాప సభ నిర్వహించారు. గతనెల 12న కవలపాడు గ్రామంలోని మద్వా ప్యాలెస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిందితుడు కల్లడ్క ప్రభాకర్ ప్రసంగిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఈ కార్యక్రమానికి దాదాపు 500 మంది హాజరయ్యారు. ఆయన ప్రసంగం మత, ప్రజా సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నదని పోలీసులు వివరించారు. నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. ఆయనపై తదుపరి చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

# చక్కని ఆరోగ్యం



## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?

మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, అవసరమైన పోషకాల సమతుల్యతను కూడా కాపాడుతాయి. కానీ కొన్నిసార్లు శరీరంలోని ఈ ముఖ్యమైన అవయవం ఇబ్బంది పడుతూ ఉంటుంది. కానీ దాని నష్టం సంకేతాలను మనం అర్థం చేసుకోలేము. ఈ నిర్లక్ష్యం ప్రమాదకరం కావచ్చు. ఆ సంకేతాలు ఏమిటి? మన మూత్రపిండాల ఆరోగ్యం గురించి మనం అప్రమత్తంగా ఉండాలి. ఉదయం నిద్ర లేచిన తర్వాత మీ కళ్ళ చుట్టూ, మీ ముఖం మీద వాపు కనిపిస్తే, అది మూత్రపిండాల దెబ్బతింటుందని హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరంలో సోడియం, ద్రవం సమతుల్యతను నియంత్రిస్తాయి.

అవి సరిగ్గా పనిచేయులేనప్పుడు కణజాలాలలో ద్రవం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది వాపుకు కారణమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత మూత్రం నురుగుగా ఉంటే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. శరీరంలో అవసరమైన ప్రోటీన్లను నిర్వహిస్తూనే మూత్రపిండాలు వ్యర్థాలను తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేనప్పుడు ప్రోటీన్ లీక్ కావడం ప్రారంభమవుతుంది. ఇది ఈ సమస్యకు దారితీస్తుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతింటున్నాయనే హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు ఈ విషపదార్థాలు రక్తంలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా అలసట, ఏకాగ్రత పెట్టడంలో ఇబ్బంది మొదలైనవి అనుభూతి చెందుతాయి. మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. మురికిని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం వల్ల శరీరంలోని ఈ రెండు మూలకాల సమతుల్యత చెదిరిపోతుంది. ఉదయం నిద్ర లేవగానే దుర్వాసన రావడం కూడా మూత్రపిండాల సమస్యను సూచిస్తుంది. మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోవడం వల్ల, రక్తంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది దుర్వాసనకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని యురేమిక్ ఫ్యాట్ అంటారు.

## పొద్దున్నే బాదం తింటే బ్రెయిన్ షార్ప్ అవుతుందట..?

ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపు తో నానబెట్టిన బాదం పప్పులు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంటి పెద్దలు తరచుగా పిల్లలకి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన బాదం పప్పులు తినమని చెప్తారు. దీనిలో విటమిన్ E, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడును బలపరిచే పనిలో ఉంటాయి. జ్ఞాపకశక్తి పెరిగేలా సహాయం చేస్తాయి. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.



అంతే కాదు బాదం పప్పులు తినడం వల్ల శరీర బరువు నియంత్రణలో కూడా సహాయం లభిస్తుంది. నానబెట్టిన బాదం పప్పుల్లో ఉండే ఎంజైమ్ లు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఈ పప్పులు తినడం వల్ల చర్మం సాఫీగా, మృదువుగా మారుతుంది. అందువల్ల శరీరంలో పోషకాలు బాగా శోషించబడతాయి. బాదం పప్పులో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు, విటమిన్ E చెడు కొలెస్ట్రాల్ తగ్గించే పనిలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గుండె కూడా బలంగా తయారవుతుంది. బాదంలో రిబోఫ్లేవిన్, ఎల్ కార్నిటైన్ ఉండటం వల్ల మెదడు శక్తి పెరుగుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. పక్కా శక్తితో మెదడు పనిచేస్తుంది.నానబెట్టిన బాదం పప్పుల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గించే పనిలో ఉంటాయి. అందువల్ల ఎక్కువ తినకుండా బరువు తగ్గడంలో ఇది సహాయకరంగా ఉంటుంది. బాదంలో విటమిన్ E , యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ముడతలు తగ్గే అవకాశం ఉంది.నానబెట్టిన బాదం పప్పుల్లో మాంగనీస్, రాగి ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో శక్తిని నిలుపుకోవడంలో సహాయం చేస్తాయి. రోజువారీ కష్టపడి పనిచేయడానికి శక్తి అవసరం. బాదం తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి వస్తుంది.బాదంలో కాల్షియం, మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరిచే పనిలో ఉంటాయి. అస్టియో ఆర్థరైటిస్ వంటి ఎముకల వ్యాధులను దూరంగా ఉంచుతాయి. ఎముకలు బలంగా ఉంటే కదలిక సులభం అవుతుంది. ఈ విధంగా ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన బాదం పప్పులు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మెదడు, గుండె, చర్మం, ఎముకలు బలపడతాయి. బరువు కూడా అదుపులో ఉంటుంది.

## బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగితే..?



బ్లాక్ కాఫీ తో నిమ్మరసం కలిపి తాగడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుందా.. అనే ప్రశ్న కు సమాధానాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. ఇలా చేయడం వల్ల శరీరంలో కొవ్వును తగ్గించే ప్రక్రియ వేగవంతం అవడమే కాకుండా.. జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. బ్లాక్ కాఫీలో ఉండే కెఫిన్, నిమ్మరసంలో ఉన్న విటమిన్ సి రెండూ కలిసి శరీరంలో కొవ్వు కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఇది బరువు తగ్గడంలో సహాయకారి అవుతుంది. శరీరం వేగంగా పని చేస్తే కేలరీలు త్వరగా ఖర్చయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది. కాఫీకి ఆస్ట్రింజెంట్ అనే లక్షణం ఉంటుంది. ఇది జీర్ణక్రియను సక్రియం చేయడంలో సహాయపడుతుంది. నిమ్మరసం కడుపులో పుల్లని రుచి కలిగి ఉండి, మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తట్టుకోవడంలో సహకరిస్తుంది. కాబట్టి బ్లాక్ కాఫీతో నిమ్మరసం తాగితే కడుపు శుభ్రంగా, నిదానంగా ఉంటుంది.ప్రతి ఉదయం బ్లాక్ కాఫీకి నిమ్మరసం కలిపి తాగడం వల్ల శరీరం చురుకుగా మారుతుంది. ఇది మనోస్థితిని మెరుగుపరచడమే కాకుండా.. ఆలోచనలు కూడా తేలికగా ఉంటాయి. అలసట, నిరాశ వంటి భావాలు తగ్గిపోతాయి. అందువల్ల రోజంతా ఉత్సాహంగా ఉండటానికి ఇది ఉపయోగపడుతుంది.నిమ్మరసంలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అవి చర్మంలోని దూషిత పదార్థాలను తొలగించి చర్మాన్ని సున్నితంగా, ప్రకాశవంతంగా చేస్తాయి. బ్లాక్ కాఫీ కూడా శుభ్రపరిచే లక్షణం కలిగి ఉండటంతో చర్మం బాగుంటుంది. కాఫీతో నిమ్మరసం కలిసి చర్మానికి ఆరోగ్యం ఇస్తాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాఫీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఇన్ఫెక్షన్లు తట్టుకునే శక్తిని కలిగిస్తాయి. ఈ రెండు కలిపితే మీరు జ్వరాలు, జలుబులు వంటి వ్యాధులు ఎదుర్కోవడంలో బలం పొందగలుగుతారు. కొన్ని సందర్భాలలో నిమ్మరసం కలిపిన బ్లాక్ కాఫీ తాగడం వల్ల మైగ్రేన్ వేదనకు ఉపశమనం లభిస్తుంది. తలనొప్పులు తక్కువగా వచ్చేవిధంగా ఇది సహాయం చేస్తుంది. వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీకి నిమ్మరసం కలిపి తాగితే శక్తి ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మీరు ఎక్కువ సమయం చురుకుగా ఉండవచ్చు. శరీరం ఎక్కువ కేలరీలను దహనం చేయడంలో సహాయపడుతుంది.

## గుమ్మడి విత్తనాలు ఆరోగ్యానికి మంచివే.. కానీ వీరికి మాత్రం విషంతో సమానం!

గుమ్మడి గింజలను క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. గుమ్మడికాయ గింజలు ఆరోగ్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానిక మంచిది. కానీ మంచిదికదాని అతిగా తీసుకుంటే అమృతం కూడా విషంగా మారుతుందని మీరు వినే ఉంటారు. ఈ విషయంలో గుమ్మడికాయ గింజలకు ఎలాంటి



మినహాయింపులేదు. వీటిని ఎక్కువగా తినడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆరోగ్యానికి మంచి చేసే గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వాటిని అధికంగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయని నిపుణులు అంటున్నారు. గుమ్మడి గింజలను అధికంగా తీసుకోవడం వల్ల కొంతమంది బరువు పెరిగే అవకాశం ఉంది.గుమ్మడి గింజలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు రావచ్చు. గుమ్మడి గింజల అలెర్జీ ఉంటే, వాటిని తీసుకోవడం తగ్గించడం మంచిది.ఈ విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, దగ్గు వస్తుంది.గుమ్మడికాయ గింజలను తరచుగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తపోటు తగ్గుతుంది. కాబట్టి ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు వీటిని తినకపోవడమే మంచిది.గుమ్మడి గింజలను చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఈ విత్తనాలు పిల్లల గొంతులో చిక్కుకునే అవకాశం ఉంది. పెద్దలు కూడా దీన్ని సరిగ్గా నమిలి, తిని మింగాలి. గుమ్మడికాయ గింజలను సరిగ్గా తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల మంచి కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సలాడ్లు, గ్రానోలా బార్లు, స్మూతీస్ వంటి ఆహారాల్లో గుమ్మడికాయ గింజలను తీసుకోవచ్చు. వీటిని తేలికగా వేయించి కూడా తీసుకోవచ్చు.

## ఈ టీ తాగితే పీరియడ్స్ నొప్పి మాయం అవుతుంది..!



హార్మోన్లు శరీరంలో సమతుల్యతలో ఉండాలి. ఇవి అసమతుల్యతగా మారితే మానసిక ఒత్తిడి, పీరియడ్స్ సమయంలో సమస్యలు, శరీరంలో వాపు వంటి సమస్యలు వస్తాయి. అయితే మన వంటింట్లో ఉండే కొన్ని సహజ పదార్థాలు ఈ హార్మోన్లను సమతుల్యంలో ఉంచడంలో చాలా ఉపయోగపడతాయి. పసుపులో మంట తగ్గించే గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ గుణాలు శరీరంలోని హార్మోన్ల స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పీరియడ్స్ సమయంలో వచ్చే తిమ్మిరి వంటి సమస్యలు తగ్గుతాయి. రోజువారీ ఆహారంలో పసుపు వేసి తింటే మంచి ఫలితం కనిపిస్తుంది. అల్లం కూడా మంట తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. శరీరంలో ఉన్న మంటను తక్కువ చేస్తుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే తిమ్మిరిని తగ్గించడంలో అల్లం మంచి పాత్ర పోషిస్తుంది. రోజూ అల్పాహారంలో లేదా టీగా తీసుకుంటే హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ చేస్తుంది. దీని వల్ల హార్మోన్ల స్థాయి కూడా సమంగా ఉంటుంది. దీనిలో కూడా మంట తగ్గించే గుణాలు ఉంటాయి. దీనిని టీలో వేసి తీసుకోవచ్చు లేదా ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైటో ఈస్ట్రోజెన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హార్మోన్ల సమతుల్యతకు చాలా అవసరం. ఓట్స్ లేదా మజ్జిగలో కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సహజ సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది. వెల్లుల్లి తినడం ద్వారా హార్మోన్లు స్థిరంగా ఉంటాయి. దీనితో పాటు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గించాలంటే మెంతులు చాలా ఉపయోగపడతాయి. మెంతి గింజలు, మెంతి టీ రూపంలో తీసుకుంటే హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. ఉదయం ఖాళీ పొట్ట మీద మెంతి టీ తాగితే మంచి ఫలితం ఉంటుంది.ఒత్తిడిని తగ్గించడంలో అశ్వగంధ సహకరిస్తుంది. ఇది శరీరంలో అడ్రినల్ గ్రంథి పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల హార్మోన్లు సమతుల్యంలోకి వస్తాయి. అశ్వగంధను పౌడర్ లేదా క్యాప్సూల్ రూపంలో తీసుకోవచ్చు.జీలకర్రలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న లక్షణాలు మంట తగ్గించి జీర్ణవ్యవస్థకు ఉపయోగపడుతుంది. జీలకర్ర టీ తాగడం వల్ల హార్మోన్ల సమతుల్యతకు సహాయమవుతుంది. తేనెలో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. తేనె మంటను తగ్గించడంలో సహాయపడుతుంది.

## యూరిక్ యాసిడ్

**ఎక్కువై ఇబ్బంది పడుతున్నారా..?**

ప్రస్తుత రోజుల్లో చాలా మందిని వేధించే ఆరోగ్య సమస్యలలో యూరిక్ యాసిడ్ పెరగడం ఒకటి. ఇది చిన్న సమస్యలా అనిపించినా.. దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయగలదు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వాపులు, కాళ్ళు చేతులు నొప్పించడం వంటి సమస్యలు ఈ స్థితికి సంబంధించినవే. శరీరంలో ప్యూరిన్ అనే పదార్థం విచ్ఛిన్నమైనప్పుడు యూరిక్ యాసిడ్ అనే వ్యర్థ పదార్థం ఏర్పడుతుంది. ఇది సాధారణంగా మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. కానీ శరీరం సరిగా దీన్ని బయటకు పంపకపోతే అది రక్తంలో చేరి కీళ్లలో చేరుతుంది. దీనితో కీళ్లలో వాపు, నొప్పి, నడవలేకపోవడం వంటి ఇబ్బందులు వస్తాయి. ఈ పరిస్థితిని సహజంగా నియంత్రించాలంటే కొన్ని రకాల ఆహార పదార్థాలు ఎంతో ఉపయోగపడతాయి. వాటిలో ముఖ్యంగా పచ్చి బొప్పాయి ముందు వరుసలో ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, సి, మెగ్నీషియం, కాల్షియం, ఫైబర్ వంటి ఎన్నో పోషకాలున్నాయి. ఇవి శరీరాన్ని శుద్ధి చేయడంలో, అంతర్గతంగా వ్యర్థాలను తొలగించడంలో మెరుగైన పనితీరును చూపిస్తాయి.యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించేందుకు బొప్పాయిని కషాయంగా తయారు చేసి తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది శరీరానికి తేలికగా జీర్ణమై, రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. బొప్పాయి కషాయాన్ని తయారు చేయడం చాలా సులువు. తాజా పచ్చి బొప్పాయిని చిన్న ముక్కలుగా కట్ చేసి ఒక గిన్నెలో ఒక గ్లాసు నీరు వేసి.. అందులో ఈ ముక్కలను సుమారు 5 నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత వాటిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఆ రసాన్ని వడగట్టి ఒక కప్పులోకి పోసి చిటికెడు రాతి ఉప్పు కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తాగితే మంచిది. ఇది యూరిక్ యాసిడ్ ను సహజంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.ఈ ప్రక్రియను వారంలో మూడుసార్లు అనుసరిస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి. అయితే దీన్ని వైద్యుల సలహా మేరకు తీసుకోవడం ఉత్తమం. ఎప్పటికప్పుడు యూరిక్ యాసిడ్ స్థాయిలను పరీక్షించుకుంటూ.. ఆహారం జీవనశైలి మార్పులు చేసుకుంటే ఈ సమస్యను అదుపులో ఉంచవచ్చు.పచ్చి బొప్పాయితో తయారైన ఈ కషాయం ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా వ్యర్థ పదార్థాల తొలగింపులో సహాయపడుతుంది.

# సినిమా



## హేటర్స్‌కి అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన ధనుష్


### మీరు ఎంత నెగెటివ్ అయిన చేసుకోండి

కోలీవుడ్ హీరో ధనుష్ ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ స్టేటస్ చేరుకున్నారు. కెరీర్‌లో ఎన్నో ఒడి దుడుకులూ ఆయన ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల కుబేర అనే చిత్రం తెరకెక్కించగా, ఇందులో నాగార్జున, రష్మిక కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని జూన్ 20న రిలీజ్ కానున్న నేపథ్యంలో చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్ మాట్లాడిన మాటలు, కొందరికి ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలానే శేఖర్ కమ్ముల ఇచ్చిన స్పీచ్, నాగార్జున మాటలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో ధనుష్ తన రాబోయే సినిమాలపై వస్తోన్న నెగిటివ్ ప్రచారాన్ని గట్టిగానే ఖండించారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తన రాబోయే సినిమాలల గురించి నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని చేసినా తనను ఏం చేయలేరని.. తన అభిమానులు తనపై వచ్చిన నెగిటివ్ ప్రచారాన్ని హ్యాండిల్ చేయగలరంటూ ధనుష్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన సినిమా విడుదలకు నెల రోజులు ఉండగానే నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని, అయిన ఏం చేయలేరని ధనుష్ అన్నారు. మీరు నాపై ఎంత నెగెటివ్ ప్రచారం చేసిన నా సినిమా విడుదల ఆపలేరు. నా అభిమానులు నాతోనే ఉంటున్నారు. నా గురించి నెగిటివ్ ప్రచారాన్ని చేసేవారు దయచేసి పక్కకు వెళ్లి ఆడుకోండి.మాకు ఇలాంటి సర్కస్ లు వద్దు. ఇక్కడ నా అభిమానులు మాత్రమే కాదు.. నా సహచరులు కూడా ఉన్నారు. వారందరు కూడా 23 ఏళ్లుగా నాతోనే ఉన్నారు. నా గురించి నెగిటివ్ రూమర్స్ ప్రచారం చేసి నన్ను అడ్డుకుంటామని మీరు అనుకుంటే దానికి మించిన మూర?త్వం ఇంకొకటి ఉండదు. గతంలో నేను చాలా ఇబ్బందులు పడి ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమా తప్పక సూపర్ హిట్ అవుతుందని ధనుష్ అన్నారు. కుబేర చిత్రంపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. భారీ అంచనాల మధ్య రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. అమిగోస్ క్రియేషన్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



## 'బేబి' డైరెక్టర్ సినిమాలో కిరణ్ అబ్బవరం

'బేబి' దర్శకుడు సాయి రాజేశ్.. మరో ప్రేమకథతో వచ్చేందుకు రెడీ అయ్యాడు. కాకపోతే ఈసారి స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. కిరణ్ అబ్బవరం, గౌరీ ప్రియ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు 'చెన్నై లవ్ స్టోరీ' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. దాదాపు రెండు నిమిషాలున్న వీడియోతో స్టోరీ ఏంటనేది చూచాయిగా చెప్పేశారు. హీరోయిన్ తొలి ప్రేమ ఎంత గొప్పదో చెబుతుంది. హీరోకి మాత్రం తొలిప్రేమపై నమ్మకం ఉండదు. తొలిప్రేమ అంత తోపేం కాదు అనే టైప్. అలాంటి వీళ్లిద్దరూ ప్రేమలో ఎలా పడ్డారు? ఈ మజిలీలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. రెగ్యులర్‌గా హైదరాబాద్‌లో కాకుండా ఈసారి స్టోరీ సెటప్ అంతా చెన్నైలో ఉండనుంది. అంటే 'ప్రేమలు' అనే మలయాళ సినిమాలో హైదరాబాద్‌ని చూపించినట్లు.. 'చెన్నై లవ్ స్టోరీ'లో చెన్నైని చూపించబోతున్నారు. గ్లింప్స్‌లో మెరీనా బీచ్, లైట్ హౌస్ చూపించారు. ఇకపోతే ఈ చిత్రానికి ఎస్కేఎన్, సాయి రాజేశ్ నిర్మాతలు కాగా.. రవి నంబూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మణిశర్మ సంగీతమందిస్తున్నారు. త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు.



## అప్పుడేమో డిజాస్టర్.. ఇప్పుడేమో రికార్డులు తిరగరాస్తోంది!

'ఖలేజా' సినిమాతో నిండా మునిగాడు నిర్మాత సింగనమల రమేశ్. కొమురం పులి, ఖలేజా సినిమాలతో ఏకంగా రూ.100 కోట్లు నష్టపోయానని ఆ మధ్య తన బాధను వ్యక్తం చేశాడు. మహేశ్‌బాబు హీరోగా నటించిన ఖలేజా సినిమా షూటింగ్ జాప్యం ఒక కారణమైతే ప్రేక్షకులు దాన్ని డిజాస్టర్‌గా మల్చడం మరో కారణం. కానీ ఆ సినిమా ఇప్పుడు అద్భుతాలు సృష్టిస్తుండటం విశేషం! 2010లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఖలేజా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. కానీ తర్వాత టీవీల్లో మాత్రం జనాలు బాగానే చూసేవారు. అసలే కొంతకాలంగా రీరిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. బిజినెస్‌మ్యాన్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, పోకిరి, ఒక్కడు.. ఇలా మహేశ్ సినిమాలే చాలావరకు రీరిలీజ్ అయ్యాయి. తాజాగా మహేశ్ తండ్రి, సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకుని ఖలేజాను 4కె వర్షన్‌లో రీరిలీజ్ చేశారు. ఇంకేముంది, మరోసారి జనం థియేటర్లకు క్యూ కట్టారు. కొత్త సినిమాలను సైతం పక్కకు నెట్టి ఖలేజా సినిమాను వీక్షిస్తున్నారు. కేవలం మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ.11.83 కోట్లు రాబట్టినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. రీరిలీజ్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తెలుగు చిత్రంగా ఖలేజా నిలిచింది. ఇది చూసిన అభిమానులు.. ఈ రికార్డులన్నీ కేవలం నీ వల్లే అవుతాయి సామి అంటూ కామెంట్లు చేస్తున్నారు.



## అనుష్క 'ఘాటి' రిలీజ్ ఎప్పుడంటే?

టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి  వెండితెరపై కనిపించి రెండేళ్లవుతోంది. ఈసారి ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. ఘాటి చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పలు కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యమైంది. దీంతో తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూలై 11న ప్రపంచవ్యాప్తంగా ఘాటి చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారిక పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో అనుష్క, విక్రమ్ ప్రభు నదిలో సంచులు మోసుకుంటూ వెళుతున్నారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ కృష్ణారెడ్డి, రాజీవ్ రెడ్డి నిర్మిస్తున్నారు. నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది. 'వేదం'తర్వాత అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ కలిసిన చేస్తున్న రెండో చిత్రమిది. అనుష్క, క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం. అనుష్క ఈ సినిమాతో పాటు మలయాళంలో కథనార్: ద వైల్డ్ సోర్సరర్ చేస్తోంది. ఇవి కాకుండా మరో నాలుగైదు సినిమాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ అవేవీ బయటకు చెప్పకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచుతోంది.

## అందాల నిధి.. ఆశలన్నీ ఆ సినిమా పైనే..

చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు రానుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆశలన్నీ ఆ సినిమా పైనే ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఈ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తెలుగు సినీప్రియులకు నిధి అగర్వాల్ ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఈ అమ్మడు నటిస్తోన్న లేటెస్ట్ మూవీ హరి హర వీరమల్లు. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాపైనే నిధి ఆశలు పెట్టుకుంది. ఇప్పటివరకు వరుస డిజాస్టర్స్ అందుకున్న నిధి.. ఇప్పుడు భారీ హిట్టు కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాపై భారీ హైప్ నెలకొంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నిధి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. అలాగే ఇటీవల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది. సినిమాల్లో నటించే హీరోయిన్స్ గురించి చాలా రూమర్స్ వస్తాయని.. ముఖ్యంగా పర్సనల్ లైఫ్ మీదనే ఎక్కువగా ఫోకస్ చేస్తుంటారని.. ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని.. ఇదంచా చాలా కామన్ అని అన్నారు.



# భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు. ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు.



ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

# కమల్ హాసన్ వ్యాఖ్యలను రాజకీయం చేయొద్దు

**ఇంటర్నెట్ డెస్క్:** కన్నడ భాషపై ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అయితే, ఈ విషయమై తాను మాట్లాడదలుచుకోలేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించిన చరిత్ర తనకు తెలియదని అన్నారు. కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలని, ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. 'దీన్ని మనం రాజకీయ అంశంగా మార్చొద్దు. మనం ఇరుగుపొరుగు వారము. శత్రువులం కాదు. అందరం కలిసిమెలిసి జీవించాలి. కర్ణాటక నీళ్లు తమిళనాడుకు వెళతాయి. అక్కడి వారు ఇక్కడకు వస్తుంటారు. నాకు ఈ అంశానికి సంబంధించి చరిత్ర గురించి తెలియదు. అందుకే, దీనిపై మాట్లాడదలుచుకోలేదు' అని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. అంతకు మునుపు సీఎం సిద్దరామయ్య కమల్ హాసన్‌ను విమర్శించారు. 'కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉంది. పాపం



కమల్ హాసన్‌కు ఈ విషయం తెలియదు' అని ఇటీవల ఓ సమావేశంలో అన్నారు.
తన తాజా చిత్రం థగ్ లైఫ్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరులో కమల్ హాసన్ మాట్లాడుతూ తమిళ భాష నుంచి కన్నడ వచ్చిందని అన్నారు. దీంతో, ఒక్కసారిగా వివాదం చెలరేగింది. వివిధ కన్నడ సంఘాలు నిరసనలకు తెరతీశాయి. కమల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కన్నడ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ భగ్గుమన్నాయి. క్షమాపణలు చెప్పకపోతే సినిమాను బ్యాన్ చేస్తామని హెచ్చరించాయి. కమల్ హాసన్ మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన తప్పు ఉంటే క్షమాపణలు చెప్పి ఉండే వాడినని అన్నారు. సినిమాపై నిషేధం హెచ్చరికల గురించి కూడా స్పందించారు. తనకు న్యాయం, చట్టంపై నమ్మకం ఉందని చెప్పారు. భారత్ ప్రజాస్వామిక దేశమని అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కన్నడ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్.. థగ్ లైఫ్ సినిమా రాష్ట్రంలో విడుదల కాకుండా బ్యాన్ చేసింది.

# తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని ఖీఃఎ స్పష్టం చేసింది. ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ, అవి ఇంకా పూర్తి స్థాయిలో వెనక్కి రాలేదు. ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేల కోట్ల రూపాయల విలువైన రెండువేల నోట్లు ఉన్నాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 మే 31 నాటికి ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని తేలింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో ఇప్పటికే 98.26 శాతం తమ వద్దకు తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ తెలిపింది.

**పోస్టాఫీస్ ద్వారా..**

అయినప్పటికీ, మిగిలిన రూ.2 వేల నోట్లను ఆర్బీఐ 19 కేంద్రాల ద్వారా ఇప్పటికీ స్వీకరిస్తోంది. ఈ ఆఫీసులు దేశవ్యా



ప్తంగా ఉన్నాయి. కాబట్టి ప్రజలు తమ వద్ద ఉన్న ఈ నోట్లను అక్కడ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది. దీంతోపాటు అక్టోబర్ 9, 2023 నుంచి వ్యక్తులు, వ్యాపారస్తులు తమ రూ. 2000 నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా ఖీఃఎ ఆఫీసులకు పంపవచ్చని వెల్లడించింది. ఈ నోట్ల విలువను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సౌలభ్యం ప్రజలకు సులభంగా నోట్లను తిరిగి ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. వాస్తవానికి, ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత, అంటే 2023 అక్టోబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను మార్చుకోవడానికి లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వ్యక్తులు లేదా సంస్థలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రజలు ఎందుకు తిరిగి ఇవ్వలేదు అనడానికి అందుకు అనేక కారణాలు ఉండవచ్చు. కొంతమంది మరచిపోయి ఉండవచ్చు. మరికొంత మందికి సమాచారం తెలియకపోవచ్చు. ఇంకొందరు ఈ నోట్లు వ్యక్తిగతంగా నిల్వ చేసుకుని ఉండవచ్చు. కారణం ఏదైనా సరే, ఖీఃఎ ఇప్పటికీ వాటిని తీసుకునేందుకు అవకాశం ఇస్తోంది. కాబట్టి వాటిని వీలైనంత త్వరగా మార్చుకోండి.

# టర్కీ ఆర్థికం..అతలాకుతలం

**న్యూఢిల్లీ :** టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుందిభారత ప్రభుత్వం టర్కీతో వాణిజ్య సంబంధాలపై కఠిన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా ఆందోళనలు, టర్కీ యొక్క పాకిస్థాన్‌కు మద్దతు నేపథ్యంలో, ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో విమాన లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లో ముగించాలని కేంద్రం ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ యొక్క ఇటీవలి చర్యలు, ముఖ్యంగా పాకిస్థాన్‌కు డ్రోన్‌లు, సైనిక సహాయం అందించడం వంటి వాటిపై భారత్ ఆందోళనలకు ప్రతిస్పందనగా వచ్చింది.టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుంది.

## అమెరికా దిగుమతులపై రాయితీలను తొలగించనున్న భారత్

**న్యూ ఢిల్లీ :** జూన్ 2 అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు ఇస్తున్న రాయితీలను క్రమంగా తొలగించాలని భారత్ భావిస్తున్నది. అంతేగాక అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయ్యే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికాకు చెందిన వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా నోటీసులు ఇప్పించినా.. అమెరికా స్పందించకపోవడంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది.భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. అయితే ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. భారత్ నిర్ణయం బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది.ఈ విషయంపై భారత్‌తో ఎలాంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను దామాషా ప్రకారం తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు.భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమిని యంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు.. ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దాంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుపడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది.సరికొత్త వాణిజ్య ఒప్పందానికి భారత్, అమెరికా అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం అగ్రరాజ్యం అనుసరిస్తున్న చర్యలతో ఆ రాయితీలకు కోతలు విధించే అవకాశం ఉంది.

## 'సర్' ని ఎవరు కాపాడే యత్నం చేశారు?



**చెన్నై:** అన్నామలై యూనివర్శిటీ క్యాంపస్‌లో ఓ యువతిపై గతేడాది జరిగిన అత్యాచార కేసులో ?39 ఏళ్ల జ్ఞానశేఖరన్ అనే వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ చెన్నై మహిళా కోర్టు సోమవారం, జూన్ 2) తీర్పునిచ్చింది. జ్ఞానశేఖరన్‌ను దోషిగా తేల్చిన మహిళా కోర్టు.. కనీసం 30 ఏళ్ల జీవిత ఖైదు విధిస్తూ తీర్పును వెల్లడించింది. 2024లో అన్నామలై యూనివర్శిటీ క్యాంపస్‌లో జరిగిన అత్యాచార కేసుకు సంబంధించి గత కొన్నాళ్లుగా అధికార డీఎంకే, ప్రధాన ప్రతిపక్ష అన్నా డీఎంకేల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. అయితే ఈ తీర్పులో ఇప్పటివరకూ నిందితుడిగా ఉన్న జ్ఞానశేఖర్‌ను ఎట్టకేలకు దోషిగా తేల్చింది మహిళా కోర్టు. ఆధారాలు నిరూపణ కావడంతో జీవితఖైదు విధించింది. ఈ తీర్పు తర్వాత ప్రధాన ప్రతిపక్షం అన్నా డీఎంకే.. డీఎంకే పార్టీని టార్గెట్ చేసింది. డీఎంకే మద్దతుదారుడైన జ్ఞానశేఖరన్‌ను కాపాడటానికి అధికార పార్టీ తన వంతు కృషి చేసిందంటూ సెటైర్లు వేసింది. ఎఫ్‌ఐఆర్‌లో 'సర్' అని పేర్కొనడాన్ని ఇక్కడ ఉదహరిస్తూ అన్నాడీఎంకే నేత పళనస్వామి.. డీఎంకే ప్రెసిడెంట్, సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించాడు. ' ఇంతకాలం 'సర్'ని ఎవరు కాపాడారు?, ఈ కేసులో జ్ఞానశేఖరన్ తప్ప ఎవరు నిందితులు కాదు. మరి ఇంతకాలం పాటు విచారణ జరపడానికి డీఎంకే ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేసింది?, కాపాడే ప్రయత్నం చేశారు. సాక్ష్యాలన్నీ బలంగా ఉండటంతో ఇంకేమీ చేయలేకపోయారు' అంటూ పళనిస్వామి విమర్శించారు. తమ ప్రభుత్వం ఒకసారి అధికారంలోకి వస్తే అన్నింటికీ సమాధానం దొరుకుతుందని పేర్కొన్నారు. దీనికి సీఎం స్టాలిన్ బదులిస్తూ.. ' మేము పారదర్శకంగా ఉన్నాం కాబట్టే.. తొందరగా తీర్పు వచ్చింది. కోర్టు కూడా ఈ కేసులో పోలీసుల తీరును కూడా కొనియాడింది. మాకు ఎవరూ రక్షణ ముఖ్యం కాదు.. మహిళ రక్షణ అనేది మా ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం అనే విషయం గుర్తించుకోండి' అని ట్వీట్ చేశారు.

**ఇంతకీ ఈ కేసు ఏంటంటే..**

గతేడాది డిసెంబర్ 23వ తేదీన జ్ఞానశేఖరన్ అన్నామలై క్యాంపస్‌లోకి ప్రవేశించాడు. అనంతరం ఆ బాధిత విద్యార్థిని స్నేహితురాలిపై దాడికి పాల్పడ్డాడు. ఆపై లైంగిక వేధింపులకు దిగడమే కాకుండా, అత్యాచారానికి ఒడిగట్టాడు. దీన్ని వీడియోగా చిత్రీకరించి ఆ యువతిని అక్కడే బ్లాక్ మెయిల్ చేశాడు. దీనిపై యువతి ఫిర్యాదు చేయగా, డిసెండర్ 24వ తేదీన కేసు నమోదైంది. ఆరు నెలల తర్వాత వచ్చిన తీర్పులో అతనికి 30 ఏళ్ల పాటు జీవితఖైదుతో పాటు రూ, 90 వేల జరిమానా విధించింది మహిళా కోర్టు. రోడ్డు పక్కన బిర్యానీలు అమ్ముకునే జ్ఞానశేఖరన్‌పై సుదీర్ఘమైన క్రిమినల్ రికార్డు కూడా ఉన్నట్లు పోలీస్ దర్యాప్తులో తేలింది.

## 16 మంది నక్సలైట్లు లొంగుబాటు..

## నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ

**సుక్మా:** వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించడాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోవడంతో వారి లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పోలీసుస్టేషన్‌లో 16 మంది నక్సలైట్లు సోమవారం నాడు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. వీరిలో తొమ్మిది మంది చింతలనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే కెర్లపెండ విలేజ్ పంచాయతీకి చెందిన వారు ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు, స్థానిక గిరిజనులపై అకృత్యాలకు విసిగిపోయి, ప్రభుత్వ పునరావాస విధానంతో జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన నక్సలైట్లు కోరుకున్నట్టు ఎస్పీ తెలిపారు.

**నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ..**

పదహారు మంది నక్సలైట్లలో 9 మంది కెర్లపెండ గ్రామానికి చెందినవారే కావడంతో ఆగ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్కీమ్ ప్రకారం కోటి రూపాయలతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నియద్ నల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకం పట్ల వీరంతా ఆకర్షితులయినట్టు చెబుతున్నారు. లొంగిపోయిన వారిలో రీటా అలియాస్ దోడి సుక్కి (36) అనే మహిళ మావోయిస్ట్ సెంట్రల్ రీజనల్ కమిటీ (సీఆర్‌ఎస్)లో చురుకుగా వ్యవహరిస్తోంది. రాహుల్ పునెం (18) పీఎల్‌జీఏ సభ్యుడిగా ఉన్నారు. వీరి ఒక్కొక్కరిపై రూ.8లక్షల రివార్డు ఉంది. మరొకరిపై రూ.3లక్షలు, ముగ్గురిపై రూ.2లక్షల చొప్పున రివార్డు ఉంది. కాగా, గత ఏప్రిల్‌లో బడేసట్టి గ్రామాన్ని నక్సల్స్ రహిత గ్రామంగా ప్రకటించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.